PDF Compressor Free Version

Licensed to post without Prepayment No. J/Nellore/003/12-14 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03

నెల్లూరు, 05.04.2013, శుక్రవారం సంపుటి : 32 సంచిక : 44 పేజీలు : 12, వెల : ₹ 4

24గం॥ చిన్నపిల్లల స్పెషలిస్టులచే వైద్యం చేయు ఏకైక చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్

నెలలు తక్కువ బిడ్డా ? సంరక్షణ కొరకు..

పుట్టిన పిల్లల ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (NICU)

Dr. T. Ravikumar's

రిచ్ హాస్పిటల్

రవి చిన్నపిల్లల హాస్పిటల్



# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి

www.lawyerteluguweekly.com


## వైయస్సార్ కాంగ్రెస్

# హౌస్‌ఫుల్









రాజకీయాలలో నౌకలు తెప్పలవుతుంటాయి... తెప్పలు నౌకలవుతుంటాయి. రాష్ట్రంలో ఇప్పుడు ఇలాంటి సీన్ నెలకొందేమోననిపిస్తుంది. నాయకుల తలరాతలే కాదు ఏకంగా రాజకీయపార్టీల నుదుటి రాతలు కూడా అప్పుడప్పుడు తిరగ బడుతుంటాయనడానికి రాష్ట్రంలో నేడు నెలకొన్న పరిస్థితులే ఉదాహరణ.

2009 ఎన్నికల వరకు రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ వాతావరణాన్నే చూస్తే ప్రతి ఎన్నికలలోనూ ఏ పార్టీ అధికారంలోకి వస్తుందనే దానితో పని లేకుండా కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల టిక్కెట్లకు తీవ్ర డిమాండ్ వుండేది. ఒక్కో అసెంబ్లీ సీటుకు ఇద్దరి నుండి ఇరవైమంది దాకా కూడా పోటీపడుతుండేవాళ్ళు. కొత్తగా విడుదలైన మహేష్‌బాబు సినిమా టిక్కెట్ల కోసం ప్రేక్షకులు క్యూలో ఎలా ఎగబడేవాళ్ళో, ఈ రెండు పార్టీల టిక్కెట్ల కోసం నాయకులు అంతగా ఎగబడేవాళ్ళు. తెలుగుదేశంపార్టీ టిక్కెట్ల పంపిణీ చంద్రబాబు చేతుల మీదుగానే జరిగేది. కాని కాంగ్రెస్ టిక్కెట్లయితే




## కాంగ్రెస్, దేశం

# అభ్యర్థులు నిల్

బ్లాక్‌లో కూడా దొరికేవి. అంటే పీసీసీ అధ్యక్షుడిగా వున్న వాళ్ళు తమ కోటాలో కొన్ని టిక్కెట్లను కోట్ల రూపాయలకు అమ్ముకుంటుండేవాళ్ళు. 2004, 2009 ఎన్నికలలో ఇలా టిక్కెట్లు అమ్ముకునే కాంగ్రెస్‌లో వున్న ఓ తెలంగాణ నాయకుడు కోట్ల రూపాయలు గడించాడు.

కాని ఈ రెండు పార్టీలకు కూడా ఈరోజు అంత సీన్ వుందా? అన్నది ప్రశ్న. తెలుగుదేశం పార్టీ టిక్కెట్లకు ఈసారి డిమాండ్ లేదు. గతంలో సీటిస్తే 10కోట్లయినా ఖర్చు పెట్టుకుంటామని నాయకులు ముందుకొచ్చేవాళ్ళు. కాని ఇప్పుడు ఖర్చులకు కనీసం 10కోట్లు ఇస్తేనే మేం పోటీకి దిగుతామనే పొజిషన్‌లో ఆ పార్టీలోని నాయకులున్నారు. గత ఏడాది కాలంలో జరిగిన ఉపఎన్నికలలో పోటీకే ఆ పార్టీ నాయకు లెవరూ ఆసక్తి చూపలేదు. అతితక్కువ అసెంబ్లీ నియోజకవర్గాలకే ఉప ఎన్నికలు జరిగాయి. కాని వాటిలో అభ్యర్థులను నిలబెట్టడానికి తెలుగుదేశం నాయకత్వం ఆపసోపాలు పడాల్సి వచ్చింది. అభ్యర్థులను బ్రతిమలాడి, భంగపడి ఖర్చులకు పార్టీనే డబ్బులిచ్చి నిలబెట్టాల్సి వచ్చింది. పట్టుమని

(మిగతా 5వ పేజీలో)

# పర్యటన బారెడు... ఫలితం జానెడు

## కిరణ్ పొగడ్తల పాటగా ముగిసిన 'ఇందిరమ్మ బాట'



రైతన్నల ఆశాదీపం సోమశిల హైలెవల్ కెనాల్‌కు శంకుస్థాపన



జిల్లా వాసుల చిరకాల కల ప్రభుత్వ వైద్యకళాశాల నిర్మాణ పైలాన్ ఆవిష్కరణ



నెల్లూరు దిశదశ మార్చనున్న కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్ ప్రారంభోత్సవం

సిద్ధడు అద్దంకి వెళ్లినట్లుగా ముగిసింది జిల్లాలో ముఖ్యమంత్రి ఎన్.కిరణ్ కుమార్‌రెడ్డి పర్యటన. గత మూడు నెలల కాలంలో ఆరుసార్లు వాయిదాపడ్డ ముఖ్యమంత్రి ఇందిరమ్మబాట ఎట్టకేలకు ఈ నెల 1, 2, 3తేదీలలో పూర్తిచేసి మమ అనిపించారు. మూడురోజుల సీఎం పర్యటనలో జిల్లాకు అదనంగా ఒరిగిందేమీ లేకపోగా, బోనస్‌గా ప్రభుత్వానికి, పాలకులకు చీవాట్లు మిగిలాయి. ప్రజాప్రతినిధులకు ఆయాసం, పోలీసులకు తిప్పలు తప్పితే ఈ పర్యటన ఫలితం ఇంకేమీ కనిపించడం లేదు. ముఖ్యమంత్రి జిల్లాలో వున్నాడని ఈ మూడురోజులు ట్రాన్స్‌కో వాళ్ళు కరెంట్‌కోతలు వేయలేదు. సీఎం రాకతో ప్రజలకు ఏదన్నా మంచి జరిగిందంటే అదొక్కటే!

ఎప్పుడో మంజూరైన పనులకు ఆయన శంకుస్థాపనలు, అప్పుడెప్పుడో పూర్తయిన పనులకు ప్రారంభోత్సవాలు




చేయడం తప్పించి సీఎంగా జిల్లా పర్యటనకు వచ్చినందుకు కొత్తగా జిల్లాకు ఇచ్చిందేమీ లేదు.

ఇంతకుముందు దివంగతనేత డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి జిల్లా పర్యటనకు వచ్చాడంటే ఫలితం ఎంతగానో కనిపించేది. అవసరాన్ని బట్టి ప్రజలు, ప్రజాప్రతినిధులు అడిగిన పనులను ఆయన వేదికమీదే మంజూరు చేసేవాళ్ళు. వై.యస్. వచ్చాడంటే వానజల్లుతో పాటూ వరాలజల్లు కూడా కురుస్తుండేది. జిల్లాకు సంబంధించిన అభివృద్ధి పనుల గురించే వై.యస్. ఎక్కువగా ప్రస్తావించేవాళ్ళు కూడా! వై.యస్. పర్యటిస్తే జిల్లా అభివృద్ధికే కాదు, జిల్లాలో పార్టీ ప్రతిష్ఠ కూడా ఇనుమడించేది. ఆయన రాక పార్టీ కేడర్‌లో ఎంతో ఉత్సాహం నింపుతుండేది. కాని ఇప్పుడు ముఖ్యమంత్రి మూడు రోజుల పర్యటన అటు జిల్లా అభివృద్ధికీ

(మిగతా 2వ పేజీలో)

PDF Compressor Free Version



# ఫలితం జానెడు

(మొదటిపేజీ తరువాయి)

ఉపయోగపడలేదు... ఇటు కనీసం పార్టీలో ఉత్తేజం నింపడానికీ ఉపయోగపడలేదు. కాంగ్రెస్‌పార్టీ రేపటి పొజిషన్ ఏంటనేది సీఎం సభలకు వచ్చిన జనాన్ని చూస్తే తెలుస్తుంది. మూడురోజుల కార్యక్రమంలో సీఎం సభకు నిండుగా జనం వచ్చిన కార్యక్రమం ఒక్కటీ లేదు. వచ్చిన అరకొర జనం కూడా మొక్కుబడిగానే రావడం జరిగింది. వచ్చినవాళ్లలో చాలామంది... సీఎం కరెంట్ సమస్యపై ప్రసంగిస్తున్నప్పుడు తిడుతున్న వాళ్ళే!

జిల్లాలో మూడు రోజుల ఇందిరమ్మ బాట ఒక ప్రహసనంగానే ముగిసింది. 1వ తేదీ ఆత్మకూరు నియోజకవర్గంలో సోమశిల హైలెవల్ కెనాల్‌కు శంకుస్థాపన చేయడంతో సీఎం ఇందిరమ్మబాట మొదలైంది. అనంతరం కండ్లేరు, రాపూరులలో జరిగిన కార్యక్రమాలలో పాల్గొన్నారు. 2వ తేదీ గూడూరు నియోజకవర్గంలో పర్యటన మొదలుపెట్టి మనుబోలు, సర్వేపల్లిలను చూసుకుని కృష్ణపట్నం పోర్టుకు చేరుకున్నారు. అక్కడ కొత్తగా నిర్మించిన కంటైనర్ టెర్మినల్‌ను ప్రారంభించారు. మొత్తం పర్యటనలో ఈ కార్యక్రమం హైలెట్‌గా నిలిచింది. సిఎం రాకను పురస్కరించుకుని పోర్టు యాజమాన్యం విస్తృతమైన ఏర్పాట్లు చేసింది. ఇక్కడ కార్యక్రమం ముగిసిన అనంతరం సీఎం నెల్లూరుకొచ్చి స్టోన్‌హౌస్ పేట రోడ్డును ప్రారంభించి ఇందిరమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆ రాత్రికే సిపిఆర్ కల్యాణ మండపంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసారు. కాంగ్రెస్ కార్యకర్తలలో వున్న నిరుత్సాహాన్ని తొలగించడంలో ఈ సమావేశం విజయవంతం కాలేకపోయింది. సీఎం ప్రసంగం పేలవంగా సాగి కార్యకర్తలకు ఇంకొంచెం నిద్ర ముంచుకొచ్చేలా చేసింది. 3వ తేదీ స్వర్ణవేదికలో 'యువకిరణాలు' కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి అనంతరం పెద్దాసుపత్రి ప్రాంగణంలో నిర్మించబోయే ప్రభుత్వ వైద్యకళాశాల, 150 పడకల సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేసారు. అలాగే నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన ఇక్కడే శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయడం జరిగింది. ఈ 'ఇందిరమ్మ బాట'లో చెప్పుకోదగ్గ పెద్ద కార్యక్రమాలు ఏవన్నా వున్నాయంటే అవి సోమశిల హైలెవల్ కెనాల్, ప్రభుత్వ మెడికల్ కాలేజీ, కృష్ణపట్నంపోర్టు కంటైనర్ టెర్మినల్ ప్రారంభోత్సవాలు మాత్రమే. కొడవలూరు మండలం రేగడిచెలికలో గోదాముల ప్రారంభోత్సవం. నెల్లూరునగర పాలకసంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంతో సీఎం జిల్లా 'ఇందిరమ్మబాట' ముగిసింది.

సీఎం పర్యటన కోసం 3500మంది పోలీసు సిబ్బందిని వినియోగించారు. వీళ్లకు సరిగ్గా తిండి తిప్పలు లేక అల్లాడారు. మాకు తలనొప్పి తెచ్చేందుకే ఈ 'ఇందిరమ్మబాట' పెట్టారు అని అధికార యంత్రాంగం తలపట్టుకుంది. మొత్తం మీద జిల్లాలో మూడురోజుల 'ఇందిరమ్మ బాట' తుస్సుమనేలా జరిగింది. సీఎం పర్యటన పగలు కంటే రాత్రివేళల్లోనే ఎక్కువ సమయం గడవడంతో ప్రజలు, అధికారులు కునికిపాట్లు పడాల్సి వచ్చింది. సీఎం హెలికాప్టర్ ఎక్కగానే హమ్మయ్యా తలనొప్పి వదిలిందని అధికారులు ఊపిరి పీల్చుకోవడం విశేషం.





# కల్యాణ వైభవం!



ఏబిఎన్ ఆంధ్రజ్యోతి స్టాఫ్‌రిపోర్టర్, 'లాయర్' పత్రికలో జర్నలిజంలో ఓనమాలు నేర్చుకున్న గయాజ్ కుమార్తె డా॥ రుబియా-డా॥ జమీర్ అహ్మద్ (ఎస్‌బిటీ అహ్మద్‌బాషా కుమారుడు)ల వివాహం గత నెల 29వ తేదీ సిపిఆర్ కల్యాణ మండపంలో వైభవంగా జరిగింది. నూతన దంపతులకు 'లాయర్' శుభాకాంక్షలు.

# వేమిరెడ్డికి ముఖ్యమంత్రి ప్రశంసలు



నెల్లూరు మినీబైపాస్ రోడ్డులో ఏప్రిల్ 2వ తేదీ మంగళవారం రాత్రి జరిగిన మహాత్మా జ్యోతిరావుపూలే సతీమణి సావిత్రి బాయిపూలే విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి ఈ బృహత్తర కార్యక్రమాన్ని తన దాతృత్వంతో నిర్వహించిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని అభినందించి మహాత్మాజ్యోతిరావు పూలే, సావిత్రిబాయిపూలే దంపతుల చిత్రపటాన్ని అందజేశారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ జ్యోతిరావు పూలే దంపతులున్న జ్ఞాపికను వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డికి బహూకరించాడు. వేమిరెడ్డి దాతృత్వంతో వంటరిగా వున్న మహాత్మారావు పూలే పక్కన ఆయన సతీమణి సావిత్రిభాయి పూలే విగ్రహాన్ని ఆవిష్కరింపజేయడం అభినందనీయం.




PDF Compressor Free Version






## రిజర్వ్‌డ్ నియోజకవర్గాలలో పోటాపోటీ




# వీరిలో ఎవరికి..?

*జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ పరంగా నెల్లూరు లోక్‌సభతో పాటు 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు సమన్వయకర్తలను నియమించారు. అంటే వీరినే అభ్యర్థులుగా అనుకోవచ్చు. జిల్లాలోని రెండు రిజర్వ్‌డ్ నియోజకవర్గాలలోనే అభ్యర్థుల ఎంపిక సమస్యగా మారింది.*

ఈ రెండింటిలో కూడా గూడూరు నియోజకవర్గానికి డాక్టర్ బాల చెన్నయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ పాశం సునీల్‌కుమార్‌లను సమన్వయకర్తలుగా నియమించడం జరిగింది. అయితే ఈ ఇద్దరిలో చివరకు సీటు ఎవరిని వరిస్తుందన్నది ప్రశ్నగా మారింది. పాశం సునీల్ యువకుడు. గతంలో మున్సిపల్ ఛైర్మెన్‌గా పనిచేసాడు. కొంత మంచిపేరుంది. సొంతంగా నలుగురు మనుషులున్నారు. అక్కడక్కడా వ్యతిరేకత వుంది. అయితే గూడూరు పట్టణంలో తెలుసుగాని గ్రామాలలో సొంతంగా పట్టులేదు. నల్లపరెడ్లకు అనుచరుడిగా పేరుంది.

ఇక బాల చెన్నయ్యను తీసుకుంటే సౌమ్యుడిగా, వివాదరహితుడిగా పేరుంది. గతంలో జడ్పీ ఛైర్మెన్‌గా సమర్ధవంతంగా పనిచేసారు. అందర్నీ దగ్గర చేసుకోగలడు. గూడూరు సీటు విషయంలో వీరిద్దరి మధ్య తీవ్ర పోటీ నెలకొంది.

మరో రిజర్వ్‌డ్ నియోజకవర్గమైన సూళ్లూరుపేటకు (మిగతా 5వ పేజీలో)




## వివేకా.. లేకుంటే అంతే!

వివేకా లేకుంటే కార్యక్రమాలు సైతం ఎంత నిస్సారంగా వుంటాయో మొన్న మూడురోజుల పాటూ జరిగిన సీఎం ఇందిరమ్మ బాటను చూస్తే తెలుస్తుంది. నెల్లూరులో జరిగిన సీఎం పర్యటనలో వివేకా లేని లోటు స్పష్టంగా కనిపించింది. బూత్‌స్థాయి నాయకులకు సరైన దిశానిర్దేశం లేక ఎవరూ జనాన్ని తీసుకురాకపోవడంతో నెల్లూరులో జరిగిన కార్యక్రమాలు వెలవెలబోయాయి.

వివేకా వుంటే ఆ కథే వేరుగా వుండేది. నెల్లూరులో ఇందిరమ్మ విగ్రహావిష్కరణ, సిపిఆర్ కళ్యాణ మండపంలో కార్యకర్తల సమావేశం, స్వర్ణ వేదికలో 'యువకిరణాలు', పెద్దాసుపత్రి ప్రాంగణంలో ప్రభుత్వ వైద్యకళాశాలకు శంకుస్థాపన, కార్పొరేషన్ సమావేశమందిరంలో అధికారులతో సమీక్షా సమావేశం వంటి కార్యక్రమాలు జరిగాయి. వివేకా వుండుంటే నాలుగైదు రోజులు ముందు నుండే పక్కాగా ప్లాన్ చేసేవాడు. ఏ కార్యక్రమం వద్దకు ఎంతమంది జనాన్ని తేవాలో ముందుగానే నిర్ణయించి ఆ బాధ్యతను డివిజన్ స్థాయి నాయకుల మీద పెట్టేవాడు. (మిగతా 5వ పేజీలో)

## పెరిగిన కరెంటు ఛార్జీలతో.. కొంప కొల్లేరే!




*మరోసారి విద్యుత్‌ఛార్జీలను పెంచుతూ ప్రభుత్వం జనానికి షాకిచ్చింది. ఇకమీదట కరెంటుబిల్లులు చూసి వినియోగదారులు పరుగులు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది.*

రాష్ట్రంలో రాజకీయపార్టీల నుంచి, ప్రజలనుంచి ఎంత వ్యతిరేకత వచ్చినా ప్రజలపై భారంమోపే విషయంలో ప్రభుత్వం ఏ మాత్రం వెనకడుగు వేయడం లేదు. ఈ క్రమంలో విద్యుత్‌ఛార్జీలను భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకుంది. పెరిగిన ఛార్జీలు సోమవారం నుండి అమలులోకి వచ్చాయి. జిల్లాలో నెలకు 8కోట్ల రూపాయల నుంచి 9కోట్ల రూపాయలు ప్రజలు అదనంగా విద్యుత్ బిల్లుల రూపంలో చెల్లించాల్సివస్తోంది. అంతేకాకుండా మైనర్, మేజర్ పంచాయితీల్లోని తాగునీరు, వీధిదీపాలను సైతం ఛార్జీల పెంపునుంచి మినహాయించలేదు. యూనిట్‌కు సరాసరి ఒక్క రూపాయిని పెంచేశారు. జిల్లాలో మొత్తం 11,15,166మంది విద్యుత్ వినియోగదారులున్నారు. వీరిలో గృహాలు 8,60,479, గృహేతర 68,829, ఆక్వా 40,672, కుటీర, చిన్నతరహా పరిశ్రమలు 695, వ్యవసాయం 1,26,674, తాగునీరు, వీధిదీపాలు 10,292, దేవాలయాలు, ఆసుపత్రులు, పాఠశాలలు 7049, హెచ్‌టీ కనెక్షన్లు ద్వారా నెలకు 43కోట్ల రూపాయలు ఆదాయం విద్యుత్ శాఖకు లభిస్తుంది. 50 నుండి 200యూనిట్లు లోపు విద్యుత్‌ను వాడే వినియోగదారులు జిల్లాలో ఎక్కువమంది ఉన్నారు. 0 నుంచి 50యూనిట్లలోపు వాడే వినియోగదారులు 4,25,000మంది, 51 నుండి 100 యూనిట్లు లోపు 2,10,000 మంది, 101 నుండి 200 యూనిట్లు వాడేవారు 1,80,000మంది, 201 నుండి 300 యూనిట్ల లోపు వాడేవారు 30,000మంది, 300 నుండి 500లోపు వాడేవారు 10వేల మంది, 500పైన యూనిట్లు వాడే వినియోగదారులు 2వేల మందిదాకా ఉన్నారు. గతంలో 6స్లాబులు మాత్రమే ఉండేవి. ప్రస్తుతం ప్రభుత్వం 10స్లాబులుగా పెంచి పేద మధ్యతరగతి ప్రజలపై తీవ్రంగా భారం మోపిందీ ప్రభుత్వం.

# ఆనం ముందు ఆనతాడా?

## మేకపాటి గౌతం అభ్యర్థిత్వంపై భిన్నాభిప్రాయాలు




*అన్ని చోట్లా గాలి వాటం రాజకీయాలు, సానుభూతి పని చేయవు. అలా పనిచేసే టట్లయితే 1983లో రాష్ట్రంలోని 294 అసెంబ్లీ సీట్లు తెలుగుదేశానికే వచ్చుండాలి. కాని 200సీట్లే వచ్చాయి. అంటే మిగతా 94సీట్లలో ఇతర కారణాలు, ప్రభావాలూ పనిచేసాయి. అంతెందుకు ఆ ఎన్నికలలోనే నెల్లూరు జిల్లాలో 11అసెంబ్లీలకు గాను 10సీట్లు తెలుగుదేశం గెలిచింది. ఒక్క ఉదయగిరి నియోజకవర్గంలో మాత్రం బీజేపీ అభ్యర్థి వెంకయ్యనాయుడు గెలిచాడు. మరి ఎన్టీఆర్ గాలి ఈ ఒక్క చోటే ఎందుకు పని చేయలేదు? గాలివాటాన్ని పూర్తిగా నమ్ముకుని అభ్యర్థుల ఎంపికలో వేసే పొరపాట్ల మూలంగానే ఇలాంటివి తిరగబడుతుంటాయి.*

రేపు ఆత్మకూరులో కూడా ఇదే జరగబోతుందా? అనే చర్చ అప్పుడే మొదలైంది. ఆత్మకూరుకు వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ సమన్వయకర్తగా మేకపాటి గౌతంరెడ్డిని నియమించడం జరిగింది. వై.యస్. సానుభూతి, జగన్ గాలి, ప్రభుత్వ వ్యతిరేకత అనే అంశాలు మాత్రమే గౌతంరెడ్డికి ఇక్కడ అనుకూల అంశాలు. ఆయనకు ఇక్కడ ప్రజలతో అంతగా సన్నిహిత సంబంధాలు లేవు. అంతెందుకు సొంత మండలం మర్రిపాడులోనే పట్టుకోల్పోయారు. మిగిలిన మండలాల్లోని నాయకులతో కూడా అంత సన్నిహిత సంబంధాలు లేవు.

ఈసారి కూడా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరు నుండే పోటీ చేసే అవకాశాలు మెండుగా వున్నాయి. ప్రభుత్వం మీద వ్యతిరేకత, కరెంటుఛార్జీలు, ధరలు వంటి ప్రభుత్వపరమైన సమస్యలను తీసి పక్కన పెడితే అన్ని విధాలా మెరుగైన నాయకుడు ఆనం రామనారాయణరెడ్డి. ఆత్మకూరు ప్రజలు కలలో కూడా వూహించని విధంగా ఆ నియోజకవర్గాన్ని ఈ 5ఏళ్లలో అభివృద్ధి చేసారు. సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి తన సొంత నియోజకవర్గం పీలేరు అభివృద్ధికి ఎన్ని నిధులు కేటాయించుకున్నాడో... ఆనం కూడా ఆయనతో పోటీ పడుతూ ఆత్మకూరుకు అన్ని నిధులు తెచ్చాడు. ఆత్మకూరు నుండి గెలిచిన తొలి రెండేళ్లలో ఆనం రామనారాయణరెడ్డి పట్ల ప్రజలలో కొంత వ్యతిరేకత వచ్చింది. కాని మిగిలిన రెండేళ్లలో ఆయన తన పనితనంతో, చేపట్టిన అభివృద్ధి పనులతో ఆ వ్యతిరేకతను అధిగమించగలిగాడు. ప్రజలలో సానుకూలత తెచ్చుకున్నారు. పని చేసాడనే పేరు సంపాదించుకున్నాడు. ఆనం ముందు గౌతంరెడ్డి రాజకీయ ఓనమాలు దిద్దే ఎల్‌కెజీ కుర్రాడు. ఆనం రామనారాయణరెడ్డి సీనియార్టీని ప్రజలు చూస్తారు. పెద్దరికాన్ని గౌరవిస్తారు. ముఖ్యంగా 'రెడ్డి' వర్గంలో అత్యధికులు ఆనంవైపే మొగ్గుచూపే అవకాశముంది. గౌతంను చిన్న పిల్లాడి కోణంలో చూసి, ఈసారికి రామనారాయణకే వేద్దాంలే అనుకునే అవకాశం వుంది. ఇక్కడ పోటీ జగన్ వర్సెస్ కాంగ్రెస్ అనే వాతావరణం వస్తే ఫర్వాలేదు. కాని ఆనం వర్సెస్ గౌతం అనే వాతావరణం వస్తే వైకాపా ప్రమాదంలో పడుతుంది. దీనికి తగ్గట్లు కొమ్మి లక్ష్మయ్య వెంకటగిరి నుండి పోటీ చేస్తారు. ఆయనకు చెందిన వర్గీయులు ఇక్కడ వైకాపాకు చేస్తారనే గ్యారంటీ లేదు. అంతేకాకుండా తెలుగుదేశంపార్టీ బలమైన అభ్యర్థిని బరిలోకి దింపకపోతే కమ్మ సామాజిక వర్గం ఎక్కువుగా ఆనం వైపే మొగ్గుచూపే అవకాశముంది.

రాష్ట్రంలో జగన్ గాలి ఎంతున్నా కాంగ్రెస్, తెలుగుదేశం, ఇతర పార్టీలు గెలుచుకునే అరకొర సీట్లలో ఆత్మకూరు వున్నా ఆశ్చర్యపోవాల్సిందేమీ లేదు.

అమ్మ ఫర్నిచర్ మాల్
మినిబైపాస్‌రోడ్, నెల్లూరు.
• సరికొత్త ప్రపంచస్థాయి మోడల్స్
• ఇంపోర్టెడ్ & ఇండియా ఫర్నిచర్
ఫైనాన్స్ సదుపాయము, ఆదివారం షాపు గలదు.


బెంగుళూరు ముంగిట నెల్లూరు రుచులు

వేగూరు కేటరింగ్ పేరుతో నెల్లూరు ప్రజలకు గత 4 దశాబ్దాలుగా షడ్రుచులతో కూడిన వంటకాలను అందిస్తూ... అదే స్ఫూర్తితో నెల్లూరులో గత రెండు సంవత్సరాలుగా శ్రావణ్య రెస్టారెంట్‌ను నడుపుతూ బెంగుళూరులో కూడా నెల్లూరు రుచులను అందించాలనే సంకల్పంతో ఇప్పుడు మీ ముందుకు వస్తుంది...

ప్రారంభోత్సవం:
ఏప్రిల్ 07, ఆదివారం
రాత్రి 7.29 గం.లకు
డిన్నర్: 8 గం.లకు

Sravanya
RESTAURANT
THE REAL SPICE OF VEGURU
OUT DOOR CATERING


37/1, Kadubisanahalli, Opposite Lane of J.P. Morgan,
Off Outer Ring Road, Near Marathahalli, Bengaluru.




ఆదరించండి... ఆశీర్వదించండి...
యం.రమణయ్య, యం.వెంకటేశ్వర్లు, యం.సురేంద్ర, కార్తిక్.సి.వి.

PDF Compressor Free Version






## ఇదేం పాలన!

రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీని నామరూపాలు లేకుండా చేయ డానికి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి కంకణం కట్టుకున్నట్లున్నాడు. లేకపోతే ప్రజలను ఈ విధంగా చావబాదడు. కరెంట్ కోతలు, సర్ ఛార్జీలతో ప్రజలు ఇప్పటికే సగం చచ్చిపోయారు. ఇప్పుడు కరెంట్ ఛార్జీలను మళ్ళీ పెంచారు. మరో పక్క రిజిస్ట్రేషన్ ఛార్జీలను పెం చారు. కిరణ్‌కుమార్‌రెడ్డి పాలనలో ప్రజలకు కష్టాలు, కన్నీళ్ళు తప్ప ఒరి గిందేమీ లేదు.

సి. రవికిషోర్, బుచ్చి.

## ప్రత్యక్షఎన్నికలైతే... మోడీనే ప్రధాని

దేశప్రధాని పదవికి ప్రత్యక్ష ఎన్ని కలు నిర్వహిస్తే నరేంద్ర మోడీ ప్రధాని కావడం ఖాయం. కులమ తాలకు అతీతంగా యువకులు, మేధావులు, మధ్యతరగతి ప్రజలు మోడీ నాయకత్వాన్నే కోరుకుంటు న్నారు. మోడీ మీద మతవాద ముద్ర వేసి కొన్ని రాజకీయపక్షాలు ఆయ నను ప్రధాని కాకుండా అడ్డుకోవా లని చూస్తున్నాయి. ప్రజాస్వామ్య రాజ్యంలో ప్రజలు కోరుకునే వ్యక్తి ప్రధాని కాలేకపోతున్నాడు. ఎంపీ లందరూ పార్టీలకు అతీతంగా దేశా భివృద్ధికోసం పాటుపడే మోడీని ప్రధానిని చేయాల్సిన అవసరం వుంది. కాని మన రాజకీయ నాయ కులు వాళ్ళ స్వార్థం వాళ్ళు చూసు కుంటారు. మన దేశంలో వున్న ఈ పరోక్ష ఎన్నిక విధానం వల్ల సమర్థు లైన వారు ప్రధానులు కాలేకున్నారు.

సి. రాజీవి, నెల్లూరు.

## ఆనం కృషి అభినందనీయం

రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రిగా ఆనం రామనారాయణరెడ్డి ఈ జిల్లా అభివృద్ధికి ఎంతగానో పాటు పడ్డాడు. గతంలో ఏ నాయకుడు జిల్లాకు తేనన్ని నిధులు తెచ్చారు. సోమశిల హైలెవల్ కెనాల్‌ను మంజూరు చేయించి ఉదయగిరి ప్రాంతానికి జీవం పోసాడు. ఆ ప్రాంత ప్రజలు జీవితాంతం ఆనంను గుర్తుపెట్టుకునే వుంటారు. నెల్లూ రులో మెడికల్ కాలేజీ ఆయన కృషి ఫలితమే.

బి. శేషారెడ్డి, నెల్లూరు.

## 'ప్రభా'తం

# అధోగతివైపు పయనం



**నిర్మాణాత్మక అభివృద్ధి, భవిష్యత్ అవసరాలకు తగ్గట్లు పనిచేయడం వంటివాటిపై కాంగ్రెస్‌పార్టీకి మొదటినుండి దృష్టిలేదు. ఆ పార్టీ విధానాలు అప్పటికప్పుడు ఓటుబ్యాంకులను కొల్లగొట్టడానికి మాత్రమే నిర్దేశించి ఉంటాయి. ఈ తాత్కాలిక పథకాలే రాష్ట్ర ఆర్థికవ్యవస్థకు, ప్రజలకు చేటు తెస్తున్నాయి.**

పాలకులలో తేడా... వారి పరిపాలనలో, వారి సామర్థ్యంలో తేడా... వారి ఆలోచనా విధానంలో తేడా... కాబట్టే వివిధ రాష్ట్రాల మధ్య అభివృద్ధిలో తేడా! ఆ రాష్ట్రాల ప్రజల జీవన విధానంలో ఎంతో తేడా! ఈ పరిస్థితులు ఎందుకొస్తున్నాయి.

ఆంధ్రప్రదేశ్ చీకటిలోకి వెలుతుంది. గుజరాత్ కాంతివంతంగా వెలుగుతోంది. ఈ రెండింటి మధ్య తేడా ఎక్కడుంది? ఎక్కడో లేదు. పరిపాలించే వారి మనస్తత్వంలో వుంది. పాలనా విధానంలో, వారు అవలంబిస్తున్న అభివృద్ధి పంథాలో వుంది. గుజరాత్‌లో కరెంట్ కోతలు లేవు. కరెంట్‌కు కొరతా లేదు. విద్యుత్ ఉత్పాదన అవసరాలకు మించి వుంది. కాబట్టే ఆ రాష్ట్రానికి విదేశీ పెట్టుబడులు పరుగులు తీస్తున్నాయి. పారిశ్రామికవేత్తలు కోకొల్లలుగా వచ్చి వాలిపోయి పరిశ్రమలు పెడుతున్నారు. అక్కడ పరిశ్రమలు నెలకొల్పే వారికి ఎటువంటి ఆటంకాలు ఎదురుకావడం లేదు. పరిశ్రమల స్థాపనకు కావాల్సిన మౌలిక సదుపాయాలన్నీ ప్రభుత్వమే కల్పిస్తుంది. పారిశ్రామికవేత్తలతో స్వయంగా ముఖ్యమంత్రి నరేంద్రమోడీయే భేటీ అయ్యి వారి సమస్యలను విని పరిష్కారాలు సూచిస్తున్నారు. ఒక నెలరోజుల్లోపే పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన అనుమతులన్నింటిని మంజూరు చేయిస్తున్నారు. పరిశ్రమలు పెట్టాలంటే అక్కడ మంత్రులకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు లంచాలు ఇవ్వాల్సిన పని లేదు. కాబట్టే ఎంతో సులభసాధ్యంగా అక్కడ పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయి. ముఖ్యంగా నరేంద్ర మోడీ భవిష్యత్ అవసరాలు, డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని తదనుగుణంగా అభివృద్ధికి శ్రీకారం చుట్టాడు. ఈ ఆధునిక సమాజంలో విద్యుత్ లేనిదే ఏదీ నడవదు. ఏ పనీ జరగదు. దీనిని గుర్తించిన మోడీ గుజరాత్‌లో భారీఎత్తున సోలార్ విద్యుత్ ఉత్పాదనకు శ్రీకారం చుట్టాడు. ఆ ఆలోచన ఈరోజు సత్ఫలితాలనిస్తుంది. జాతీయ రహదారుల మీద సైతం సోలార్ ప్యానెల్స్‌ను అమర్చి గుజరాత్‌లో విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నారంటే మోడీ దూరదృష్టి, ఆయన ఆలోచనా విధానం ఎంతగొప్పగా వుందో అర్థం చేసుకోవచ్చు. ఈరోజు గుజరాత్‌లోనే కాదు బీహార్, ఒరిస్సా, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాలలో కూడా సమర్థవంతంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రులు నిర్ణయాత్మకమైన అభివృద్ధి మీద దృష్టిసారించారు. ఈరోజు ఒక పని చేస్తున్నామంటే దానివలన ప్రజలకు శాశ్వతంగా ప్రయోజనం కలగాలనే దిశలో ఈ రాష్ట్రాలలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి.

ఇందుకు భిన్నంగా కొన్ని రాష్ట్రాలలో అభివృద్ధి రాజకీయాలకు పరిమితమవుతుంది. తమిళనాడునే చూద్దాం... ప్రతి ఎన్నికలలోనూ ప్రజలకు ఒక పార్టీ వాళ్ళు టీవీలను ఉచితంగా ఇస్తామంటే, ఇంకో పార్టీవాళ్ళు మేం ల్యాప్‌టాప్‌లు ఉచితంగా ఇస్తామంటుంటారు. ఇటువంటివి తాత్కాలిక తాయిలాలు. ఇలాంటి పథకాల వల్ల ఖర్చు వేలకోట్లలో వుంటుంది. ఫలితం రాజకీయ పార్టీలకు ఓట్ల రూపంలో వున్నా, రాష్ట్ర ఖజానాకు మాత్రం భారీ బొక్క పడుతుంది. ఇటువంటి తాత్కాలిక పనులకు శ్రీకారం చుట్టింది కాంగ్రెస్‌పార్టీయే. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అప్పటికప్పుడు ప్రజలకు వరాలు గుప్పించడం కాంగ్రెస్‌కు వెన్నతోపెట్టిన విద్య. ఆరున్నర దశాబ్దాలుగా కాంగ్రెస్‌పార్టీ తాత్కాలిక ఆకర్షణీయ పథకాలతోనే ప్రజలను మభ్యపెడుతూ వచ్చింది. ఆ పథకాలు కొన్ని వర్గాల ప్రజలను బానిసలుగా మార్చేసాయి. ఈరోజు ఎన్నికలొచ్చాయంటే ప్రజలు నా వూరికి ఏం పనులు జరిగాయనే దానికన్నా నా ఇంటికి ఏమొచ్చిందనే ఆలోచిస్తున్నారు. అంటే ప్రజలు కూడా దీర్ఘకాలం ప్రయోజనాలందించే అభివృద్ధి పనుల గురించి ఆలోచించడం లేదు. అప్పటికప్పుడు వచ్చే తాత్కాలిక ప్రయోజనాల వైపే మొగ్గుచూపుతున్నారు. ప్రజల బలహీనతను గుర్తించిన కాంగ్రెస్ పాలకులు శాశ్వత అభివృద్ధి పనులను పక్కనపడేసి, కిలో రూపాయి బియ్యం, ఇంటింటికి లాంతర్, వడ్డీ లేని ఋణాలు, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు వంటి ఓట్ల బ్యాంకు కార్యక్రమాలు పెట్టుకుంటుంటారు.

పాలకులలో నిర్మాణాత్మకమైన అభివృద్ధిపై దృష్టి లేకపోతే ప్రజలు ఏ విధంగా కష్టాలు అనుభవించాల్సి వస్తుందనేదానికి నేడు రాష్ట్రంలో నెలకొన్న గాఢాంధకార పరిస్థితులే ఉదాహరణ. కాంగ్రెస్ ప్రభుత్వాలలో నిర్ణయాత్మక అభివృద్ధి గురించి ఆలోచన వుండదు. అప్పటికప్పుడు తాయిలాలిచ్చి ఓట్లు దండుకోవడమే వారి పద్ధతి. దేశంలో విద్యుత్ ఎప్పటికప్పుడు అవసరమయ్యే వస్తువు. ఏరోజుకారోజు డిమాండ్ పెరిగే వస్తువు కూడా! కాని భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని తగిన విద్యుత్ ఉత్పాదన అందించడంపై కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎప్పుడూ దృష్టి పెట్టలేదు. మన రాష్ట్ర ప్రభుత్వాన్నే తీసుకుందాం. రాష్ట్రంలో నిర్ణయాత్మక అభివృద్ధివైపు ఏ కాంగ్రెస్ ముఖ్యమంత్రన్నా దృష్టి పెట్టాడంటే అది ఒక్క వై.యస్. రాజశేఖరరెడ్డే. తన ఐదేళ్ల పాలనలో ఆయన ఇరిగేషన్, విద్యుత్, పారిశ్రామిక రంగాలపై దృష్టి పెట్టాడు. వాటి అభివృద్ధికి తీవ్రంగా కృషి చేసాడు. ఆయన హయాంలో ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లు, విద్యుత్ ప్రాజెక్ట్‌లు ఎన్నో మంజూరయ్యాయి. ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లు పూర్తయితే ఈ తరం వాళ్లకే కాదు, ఇంకో నాలుగుతరాల ప్రజలకు కూడా అవి ఉపయోగపడతాయి. ఆయన మంజూరుచేసిన విద్యుత్ ప్రాజెక్ట్‌లు పూర్తయివుంటే ఈరోజు విద్యుత్ కష్టాలు వుండేవి కావు.

కాని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వాటి గురించి ఆలోచించడం లేదు. విద్యుత్ ఉత్పాదనను ఏ విధంగా పెంచాలి, ఈరోజున్న సమస్యను రేపటికి ఎలా పరిష్కరించుకోవాలనే దిశగా ఆలోచన చేయడం లేదు. కరెంట్ ఉత్పాదన తక్కువగా వుంది కాబట్టి ఛార్జీలు పెంచడం ఒక మార్గం అనుకుంటున్నారు. అసమర్థులు, అభివృద్ధిపై ముందుచూపు లేని వాళ్ళు పాలకులుగా వస్తే ప్రజల తలరాతలు ఎంతగా తిరగబడుతాయనే దానికి నెల తిరిగేసరికి చేతికి రాబోతున్న కరెంట్ బిల్లులే ప్రత్యక్షసాక్ష్యం. అయితే ఒక్క విషయం చెప్పుకోవాలి. ఎన్నికల సీజన్‌లో కూడా ఇంత ధైర్యంగా కరెంట్ ఛార్జీలు పెంచారంటే... అది కిరణ్ సాహసమే. ఎలాగూ మళ్ళీ అధికారంలోకి రాలేమన్న నమ్మకంతో ఆయన ప్రజలను ఈ విధంగా ఏడిపిస్తుండవచ్చు.

## 'అంతర్'జాతీయం

- వివాదాస్పద ప్రకటనలతో తరచూ వార్తల్లోకెక్కే ప్రెస్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ జస్టిస్ మార్కండేయ కట్జూ మరోసారి అదే పని చేసారు. 90శాతం మంది భారతీయులు పశువులు, గొర్రెల మందల్లా ఓట్లేస్తారన్నారు. కుల, మతాల ప్రాతిపదికన వాళ్ళు ఓట్లు వేస్తున్నారు కాబట్టే నేరగాళ్ళు చట్టసభలలోకి ప్రవేశిస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది అసలైన ప్రజాస్వామ్యం కాదని, అందుకే ఆ గొర్రెల మందలో నిల్చుని తాను ఓటేయలేనని పేర్కొన్నారు.
- అయోధ్యలో వైభవోపేతమైన రామమందిరాన్ని నిర్మించాలని ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ పిలుపునిచ్చారు. ఆదివారం గుజరాత్‌లోని మణినగర్‌లో జరిగిన 'హిందూ సంగం' బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధో నాయకత్వాన్ని హిందువులు స్వీకరించేందుకు రంగం సిద్ధమైందన్నారు.
- బీజేపీ జాతీయ కార్యవర్గాన్ని 203మందితో ఎంపిక చేసారు. ఈ కమిటీలో నరేంద్ర మోడీ టీంకు ప్రాధాన్యత దక్కడం విశేషం.
- భారత రోదసీ కార్యక్రమాలు ఎంతో గొప్పగా వుంటున్నాయని, ఇస్రో బాగా పనిచేస్తుందని భారత సంతతి అమెరికన్ వ్యోమగామి నేవీ కెప్టెన్ సునీతా విలియమ్స్ పేర్కొన్నారు. సోమవారం ఢిల్లీలోని నేషనల్ సైన్స్ సెంటర్‌లో జరిగిన విద్యార్థులతో ఇష్టాగోష్టిలో ఇస్రో చంద్రయాన్-1, 2 ప్రాజెక్టులను, ఈ ఏడాది నిర్వహించనున్న అంగారక యాత్రను ప్రశంసించారు. తాను అంతరిక్షయాత్రకు వెళ్లినప్పుడు ఉపనిషత్తులు, భగవద్గీతను వెంట వుంచుకున్నట్లు వెల్లడించారు.
- వివిఐపి హెలికాప్టర్ల కొనుగోలు ఒప్పందంలో ఇటలీకి చెందిన అగస్టా వెస్ట్ ల్యాండ్ కంపెనీకి అనుకూలంగా వ్యవహరించినందుకు వైమానికదళ మాజీప్రధానాధికారి ఎస్.పి త్యాగికి ముడుపులు అందినట్లు సిబిఐ తన నివేదికలో పేర్కొంది. ఈ వ్యవహారంలో దళారులుగా వ్యవహరించిన గిడో హస్కే, కార్లోగెరోసాల నుండి త్యాగికి ముడుపులు అందినట్లు వెల్లడించింది.
- దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 65ఏళ్లు అయినా మహిళలకు సరైన భద్రత లేకుండా పోయిందని సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. పోలీసుల కిరాతకానికి సంబంధించి పంజాబ్, బీహార్‌లలో జరిగిన రెండు సంఘటనలను ప్రస్తావిస్తూ సుప్రీం ఈ విధంగా వ్యాఖ్యానించింది.

## వార్త వ్యాఖ్య

వార్త :- ఛార్జీలపై సీఎం ఏకపక్ష నిర్ణయం. - ఆజాద్‌కు చిరంజీవి లేఖ.
వ్యాఖ్య :- *వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను తుడిచిపెట్టాలనేది మన సీఎం లక్ష్యం.*

వార్త :- సీఎంకు ప్రజలంటే లెక్కలేదు. - బీజేపీ నేత వెంకయ్య.
వ్యాఖ్య :- *ప్రజలకు కూడా సీఎం అంటే లెక్కలేకుండా పోయింది లేండి!*

వార్త :- పేదోళ్ల లైట్లు, ఫ్యాన్లు వాడడం వల్లే కరెంట్ సమస్య. - ఎమ్మెల్సీ కొలగట్ల వీరభద్రస్వామి.
వ్యాఖ్య :- *పెద్దోళ్ల ఏ.సి.లు వాడడం వల్ల కాదంటారు.*

వార్త :- ఇలాగైతే ప్రజల్లోకి వెళ్ళేదెలా? - కరెంట్‌ఛార్జీల పెంపుపై కాంగ్రెస్ నేతల్లో గుబులు.
వ్యాఖ్య :- *ప్రజల్లోకి వెళ్లే పని లేకుండా చేస్తున్నారులే ఈసారికి మీకు.*

వార్త :- మాట వినని వారిపైకి సీబీఐ. - యూపీ సీఎం అఖిలేష్ విమర్శ.
వ్యాఖ్య :- *సీబీఐ ప్రధానవిధి అదే అయ్యింది.*

వార్త :- సెట్ అప్ బాక్స్‌లు లేక టీవీలు బంద్.
వ్యాఖ్య :- *పోనీలెండి... కొన్ని రోజులన్నా ఇళ్ళల్లో ప్రశాంతంగా ఉంటారు.*

వార్త :- తెలంగాణ పేరుతో కేసీఆర్ దందా! - రేణుకా చౌదరి.
వ్యాఖ్య :- *సెంటిమెంట్ ప్రజలది... సెటిల్‌మెంట్లు కేసీఆర్‌కు...*

వార్త :- చావడానికి సిద్ధమైన కాంగ్రెస్. - కరెంట్ ఛార్జీల పెంపుపై కిషన్‌రెడ్డి.
వ్యాఖ్య :- *రాజకీయాలలో ఆత్మహత్యల గురించి విన్నాం గాని సామూహిక ఆత్మహత్య గురించి ఇప్పుడే చూస్తున్నాం.*

వార్త :- ఉచితవిద్యుత్ అవసరమా? - 'దేశం' నేతలకు గవర్నర్ ఎదురుప్రశ్న.
వ్యాఖ్య :- *పెద్దోళ్ళకు కాదు పేదలకు అవసరమే!*

PDF Compressor Free Version



# హౌస్‌ఫుల్

(మొదటిపేజీ తరువాయి)

పాతిక నియోజకవర్గాలు కూడా లేని ఉప ఎన్నికలలోనే పరిస్థితి ఇలా వుంటే ఇక రేపు 294అసెంబ్లీలకు, 42లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ఎక్కడ నుండి వెదికి తీసుకురావాలి.

చంద్రబాబు రెండుకళ్ళ సిద్ధాంతం మూలంగా తెలంగాణలో ఆ పార్టీ నాయకులు చాలామంది టీఆర్ఎస్, వైకాపాలలోకి వెళ్ళిపోయారు. సరుకున్న నాయకులంతా ఇతర పార్టీలలోకి వలసపోగా, నిస్సారమైన నాయకులే మిగిలివున్నారు. సీమాంధ్రలలోనూ ఇదే పరిస్థితి. ఎమ్మెల్యేలతోపాటు చాలామంది గట్టి నాయకులు జగన్ గూటికి చేరారు. రేపటి ఎన్నికలలో 294అసెంబ్లీకు గట్టి అభ్యర్థులు దొరకడం చంద్రబాబుకు కష్టమే అవుతుంది. కాంగ్రెస్‌లో టిక్కెట్లు అంటే ఇంతకుముందు పైరవీలు, డబ్బుతోనే నడిచేది, రేపటి ఎన్నికలలో ఆ పరిస్థితి లేదు. వచ్చే ఎన్నికలలోనే కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తుందన్న ఆశ ఆ పార్టీ నాయకులలో కూడా లేదు. కాబట్టి టిక్కెట్ల కోసం ఆ పార్టీ నాయకులు అంతగా ఆసక్తిచూపడం లేదు. ఇప్పుడు ఎమ్మెల్యేలుగా వున్న వారిలోనే చాలామంది రేపటి ఎన్నికలలో కాంగ్రెస్ తరపున పోటీ చేయడానికి నిరాకరించే అవకాశాలున్నాయి. కాంగ్రెస్‌లో లోక్‌సభ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులకు కొరత వుండకపోవచ్చుగాని 294 అసెంబ్లీకు అభ్యర్థులు దొరకడం మాత్రం పెద్ద సమస్యగానే మారబోతుంది.

వైయస్సార్ కాంగ్రెస్‌కు రాబోయేవి మొదటి సార్వత్రిక ఎన్నికలు. కాని ఆ పార్టీ టిక్కెట్ల కోసం మాత్రం నాయకులు తన్నుకుంటున్నారు. జగన్ పార్టీలో సీటు తెచ్చుకుంటే చాలు... ఎమ్మెల్యే లేదా ఎంపీ అయిపోయినట్లేనన్నంత వాతావరణం వచ్చేసింది. ఈ నమ్మకంతో ఆ పార్టీ టిక్కెట్ వచ్చిందంటే భాగ్యలక్ష్మి లాటరీ వచ్చినట్లేనన్నంత ఆత్రంతో టిక్కెట్లకు పోటీపడుతున్నారు. పార్టీ సమన్వయకర్తల రూపంలో ఇప్పటికే ఆ పార్టీలో చాలామందికి టిక్కెట్లు ఖరారయ్యాయి. ఎన్నికలకు ఇంకా ఏడాది గడువుండగా ఇప్పుడే అభ్యర్థులను ఖరారు చేయడమనేది జగన్ దూకుడుకు అద్దం పడుతుంది.

మొత్తానికి జగన్ మెరుపు వేగానికి కాంగ్రెస్, తెలుగుదేశంలు కుదేలవుతున్నాయి. ఈ రెండు పార్టీలు అభ్యర్థులు లేక వెలవెలబోతుంటే వైకాపాలో మాత్రం టిక్కెట్లకు విలవిలలాడుతున్నారు.

# వీరిలో ఎవరికి..?

(3వ పేజీ తరువాయి)

ఇంతవరకు సమన్వయకర్తలను నియమించలేదు. మాజీఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం, మాజీమంత్రి పసల పెంచలయ్య అల్లుడు కె.సంజీవయ్యల మధ్య పోటీ నెలకొని వుంది. సూళ్ళూరుపేట నియోజకవర్గంలో నెలవల అంటేనే తీవ్ర వ్యతిరేకత వుంది. ఈ నియోజకవర్గంలో రాజకీయాలను శాసించే 'రెడ్డి' సామాజికవర్గం మొత్తం కూడా నెలవల అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తుంది. దీనికి కారణం నెలవల ఎమ్మెల్యేగా వున్నప్పుడు వీరితో కోరి శత్రుత్వం తెచ్చుకోవడమే. కాని నియోజకవర్గంలో పసల పెంచలయ్యకు వివాదరహితుడిగా మంచి పేరుంది. ఆయన అల్లుడు సంజీవయ్య కూడా ప్రజలతో మంచి సంబంధాలు కలిగి మంచిపేరు తెచ్చుకున్నాడు. మొదట్లోనే పార్టీలో చేరాడని తప్పితే నెలవలకు టిక్కెట్ ఇవ్వడానికి అంతకుమించి అర్హత లేదు. నెలవల అభ్యర్థిత్వాన్ని జిల్లాలో మేకపాటి వర్గం వ్యతిరేకిస్తుంది. సంజీవయ్య వైపే వైకాపా జిల్లా నాయకులు మొగ్గు చూపుతున్నారు. ఒకవేళ జిల్లాలో ఒక చోటన్నా మహిళకు సీటివ్వాలనుకుంటే సూళ్ళూరుపేట నుండి సంజీవయ్య సతీమణిని నిలబెడితే సరిపోతుందని అభిప్రాయపడితున్నారు. సూళ్ళూరుపేటలో నెలవల కంటే సంజీవయ్య బెటర్ అనేది ఇక్కడి వైకాపా కార్యకర్తల టాక్!

# లేకుంటే అంతే!

(3వ పేజీ తరువాయి)

ప్రతి కార్యక్రమాన్ని వివేకానే స్వయంగా పర్యవేక్షించేవాడు. అధికారులను నిద్రపోనిచ్చేవాడు కాదు. తానూ నిద్రపోయేవాడు కాదు. సీఎం కోసం జనం రాకపోయినా, వివేకా బలవంతం మీదన్నా జనం వచ్చే వాళ్ళు. డివిజన్ స్థాయి నాయకులు వివేకా దెబ్బకు భయపడి సచ్చినట్లు టౌన్‌బస్సుల్లో, ట్రాక్టర్లలో జనాన్ని తోలేవాళ్ళు. కాని వివేకా నెల్లూరులో లేకపోయేసరికి సీఎం సభలు వెలవెల పోయాయి.

# కాంగ్రెస్ వైఫల్యం వల్లే ఈ అంధకారం

## టీడీపి జిల్లా అధ్యక్షులు బీదా రవిచంద్ర

కాంగ్రెస్ అసమర్ధపాలనవల్లే రాష్ట్రంలో అంధకారం నెలకొందని టిడిపి జిల్లా అధ్యక్షుడు బీదరవిచంద్ర విమర్శించారు. మంగళవారం పెంచిన కరెంట్‌చార్జీలు, సర్‌చార్జీలకు నిరసనగా టిడిపి కార్యాలయంలో నల్లపత్రాన్ని విడుదలచేశారు. ఈ సందర్భంగా బీద రవిచంద్ర మాట్లాడుతూ తమ పార్టీ మూడునెలలుగా విద్యుత్ భారానికి నిరసనగా పోరాటాలు చేస్తున్నదని, అసెంబ్లీలో నిరసనలు తెలిపామన్నారు. గవర్నర్‌కు వినతిపత్రం సమర్పించామన్నారు. నిరవధిక నిరహారదీక్షలు చేశామన్నారు. విద్యుత్‌కు అధిక బడ్జెట్ కేటాయించిన ఘనత టిడిపిదేనన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నేతలు విద్యుత్ దుస్థితికి కారణం చంద్రబాబునాయుడేనని అనడం సరికాదన్నారు. ఈనెల 14వతేది వరకు విద్యుత్ భారాల రద్దుచేయాలని కోరుతూ గ్రామాల్లో ప్రజల నుంచి సంతకాలు సేకరిస్తామన్నారు. 15వతేది నిరసన ప్రదర్శనలు చేపడుతామన్నారు. 22వతేదీన టిడిఎల్పీ నేతలతో కలసి రాష్ట్ర గవర్నర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి రాష్ట్ర కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, టిడిపి నాయకులు బద్దెపూడి రవీంద్ర, అన్నం దయాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పన్నుల వసూల్లో

# నెల్లూరు రికార్డ్


### మార్చి 30 ఒక్కరోజే 1.52కోట్లు వసూలు

మునిసిపల్ పన్నుల వసూళ్ళలో నెల్లూరు నగరపాలక సంస్థ రికార్డ్ సృష్టించింది. మార్చినెల 30వతేది ఒక్కరోజే 1.52కోట్లు వసూలు చేసింది. 2012-13 సంవత్సరంలో ఇంటి పన్నులను 27 కోట్లకు పైగా వసూలు చేసింది. ఏడాదిలో అన్ని రకాల భవనాలు, ఇళ్ళనుంచి పన్నులు 26.10కోట్లు పైగా వసూలు చేసింది. మొత్తం 37కోట్లకుగాను 10.58కోట్లు వసూలు చేయాల్సి వుంది. పన్నుల్లో వడ్డీని మినహాయించడంతో ఈ మొత్తం వసూలైంది.

## నెల్లూరు భక్తులకు

# శ్రీవారి ప్రసాదాలు

తిరుమల ప్రసాద మంటే ప్రతి ఒక్కరికీ ఎంతో ఇష్టం. శ్రీవారికి ఇష్టమైన తిరుమల లడ్డు కోసం ప్రతిఒక్కరూ పరితపిస్తుంటారు. ఇకనుండి శ్రీవారి భక్తుల కోసం ప్రతి నెల 2వ శనివారం నెల్లూరులోని టిటిడి కల్యాణ మండపంలోనే తిరుమల లడ్డూలను అందజేయనున్నట్లు టిటిడి ధార్మిక సలహామండలి సభ్యులు వాకాటి విజయకుమార్‌రెడ్డి తెలియజేశారు. ముఖ్యంగా ఏడు కొండలెక్కి తిరుమలేశుని దర్శించుకుని ప్రసాదాలు పొందలేని వృద్ధులు, వికలాంగుల వంటివారికి శ్రీవారి ప్రసాదాలను అందజేయనున్నారు.



# పుణ్య సంస్మరణ

మాన్యుడు, మరపురాని నేత

## సోమిరెడ్డి రాజగోపాలరెడ్డి గారు

కీర్తిశేషులై ఏప్రిల్ 6వ తేదీకి
30 సంవత్సరములు నిండుతాయి.

ఈ సందర్భంగా ఆ పుణ్యమూర్తిని స్మరిస్తూ...
*వారి పవిత్రాత్మకు భక్త్యంజలి ఘటిస్తున్నాము.*

**సోమిరెడ్డి హైమావతమ్మ (భార్య)**



కుమారులు :
**సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి**
తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు
**లేట్ సోమిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి**

కుమార్తెలు :
**కట్టంరెడ్డి సంయుక్త**
**కేతిరెడ్డి ఉష**

మరియు కుటుంబసభ్యులు




ఈ నెల 1వ తేదీన 'ఇందిరమ్మబాట'లో భాగంగా రాపూరు మండలం కండలేరు వద్ద జరిగిన 'మీనోత్సవం' సభలో ముఖ్యమంత్రి ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డికి టోపీ, చేపల వలను బహుకరిస్తున్న మత్స్యకారులు

## నెల్లూరు కబుర్లు

- ఈసారి తప్పలేదు

## జిల్లాలో వివిపిల జోరు

ముఖ్యమంత్రి ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి ఈసారి మాట తప్పకుండా నెల్లూరొచ్చారు. 1వ తేదీ నుండి మొదలైన ఆయన ఇందిరమ్మబాట కార్యక్రమం 3వ తేదీ సాయంత్రం వరకు జరిగింది. 1వ తేదీ సోమశిల నుండి ఆయన పర్యటన మొదలుకాగా, మూడురోజుల్లో ఆత్మకూరు, వెంకటగిరి, గూడూరు, సర్వేపల్లి, కోవూరు, నెల్లూరు నగరం, రూరల్ నియోజకవర్గాలలో ఇందిరమ్మబాట కార్యక్రమాలు జరి గాయి. ఆయనతోపాటు కేంద్రమంత్రి పనబాక లక్ష్మి, పీసీసీ అధ్యక్షుడు బొత్స సత్యనారాయణ, రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జ్‌మంత్రి పితాని సత్యనారాయణ, కన్నా లక్ష్మీనారాయణ, జె.గీతారెడ్డి, కొండ్రు మురళి, బసవరాజు సారయ్య, బాలరాజు, డొక్కా మాణిక్యవరప్రసాద్ ఆయన పర్యటనలో పాలుపంచుకున్నారు.

### బెంగుళూరులో...

## వేగూరు రుచులు

వేగూరు వంట అంటే దేశవ్యాప్తంగా ప్రసిద్ధి. ముఖ్యంగా 40ఏళ్లుగా క్యాటరింగ్ రంగంలో విశేష అనుభవం గడించిన యం.రమణయ్య, ఆయన కుమారులు వెంకటేశ్వర్లు, సురేంద్రలు నెల్లూరు మినీబైపాస్‌రోడ్డులో శ్రావణ్య రెస్టారెంట్‌ను ప్రారంభించడం తెలిసిందే! వాళ్లు బెంగుళూరు ప్రజలకు సైతం తమ ఆతిథ్యసేవలు అందించాలనే సంకల్పంతో బెంగుళూరు నగరం, మరత హల్లి, కదుబిసనహల్లిలో శ్రావణ్య రెస్టారెంట్ మరియు అవుట్‌డోర్ క్యాటరింగ్ విభాగాన్ని ఈనెల 7వతేదీ రాత్రి 7.29 గంటలకు ప్రారంభిస్తున్నారు. బెంగుళూరులో వుంటున్న నెల్లూరీయులకైతే ఇక మంచి వంటకాల కోసం ఎక్కడెక్కడో తిరగాల్సిన పనిలేదు. వేగూరు సోదరులకు 'లాయర్' అభినందనలు.

## నారాయణలో స్నాతకోత్సవం



నెల్లూరు వేదాయపాళెంలో ఉన్న నారాయణ ఈ-టెక్నో స్కూలులో సోమవారం స్నాతకోత్సవం నేత్రపర్వంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తొలుత విద్యాసంస్థల డీన్ చంద్రజ్యోతి జ్యోతిప్రకాశనం గావించి ప్రారంభించారు. విద్యార్థులకు వివిధ సాంస్కృతిక పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం యుకేజీ విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేసారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల ఏజియం రమణారెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి, వైస్‌ప్రిన్సిపాల్ ప్రసన్న, ఏఓ ప్రభాకర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్వామిరారా చిత్ర యూనిట్ హల్‌చల్



నెల్లూరు సిరిమల్టిప్లెక్స్ థియేటర్‌లో ప్రదర్శిస్తున్న స్వామిరారా చిత్రయూనిట్ సోమవారం థియేటర్ వద్ద హల్‌చల్ చేసింది. ఈ చిత్రంలో నటించిన హీరో నిఖిల్ మాట్లాడుతూ చిన్న బడ్జెట్‌లో నిర్వహించిన సినిమా పెద్దహిట్ అయిందని దీనికి కారణం ప్రేక్షకాదరణ అని పేర్కొన్నారు. మధ్యాహ్నం మ్యాట్నీషో మధ్యలో సినిమా హాల్లోకి నిఖిల్, చిత్రబృందం వెళ్ళి స్వామిరారా సినిమా చూస్తున్న ప్రేక్షకులను పలకరించి మాట్లాడుతూ హ్యాపీడేస్ తర్వాత అంత పెద్ద హిట్ ఇచ్చిన చిత్రం ఇదేనన్నారు. ప్రేక్షకుల కోరికపై 'స్వామిరారా' చిత్రంలోని పాటలకు స్టెప్‌లేసి అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో జోగిబ్రదర్స్, చిత్రనిర్మాత సందీప్ కొరటాల, చిత్రదర్శకుడు సుధీర్‌వర్మ, సిరిమల్టీప్లెక్స్ మేనేజర్ బి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సిఐడి డిఎస్పీగా కృష్ణకిషోర్‌రెడ్డి

నెల్లూరు సిఐడి డిఎస్పీగా కృష్ణకిషోర్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. తిరుపతిలో పనిచేస్తున్న కృష్ణకిషోర్‌రెడ్డిని ఇటీవలే నెల్లూరు సిఐడి డిఎస్పీగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. నెల్లూరు మూలాపేటలోని సిఐడి కార్యాలయంలో కృష్ణకిషోర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.

### కరెంటు సంక్షోభంలోనూ...

## నగరంలో విద్యుత్'కిరణాలు'



రాష్ట్ర ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి నెల్లూరు పర్యటన సందర్భంగా విద్యుత్‌శాఖ అధికారులు చేసిన విద్యుత్ దుర్వినియోగంపై ప్రజలు అవాక్కవుతున్నారు. ఓ ప్రక్క రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం, జిల్లాలో విద్యుత్‌కోతలతో ప్రజలు అల్లాడుతున్నారు. ముఖ్యమంత్రి మాత్రం విద్యుత్ పెంపు విషయంపై ప్రజలు అర్థం చేసుకోవాలంటూ పదేపదే నొక్కి వక్కాణిస్తున్నారు. కాని మన అధికారులు మాత్రం అతిగా వ్యవహరిస్తున్నారు. నెల్లూరు ఆత్మకూరు బస్టాండు నుంచి మినీబైపాస్ రోడ్డు, హరనాథపురం సెంటర్ తదితర ప్రాంతాల భవనాలపై, ఫ్లైఓవర్ వంతెనల మీద దీపాలను అలంకరించారు. విద్యుత్ కోతలతో ప్రజలు నానా అగచాట్లు పడుతుంటే, అధికారులు మాత్రం ఈ విధంగా దుబారా చేయడం ఓవర్ యాక్షన్‌గా వుందని ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు.

### జె.యల్.నారాయణ చేతికి

## లోక్‌సత్తా

లోక్‌సత్తా పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ అధ్యక్షుడిగా జె.యల్.నారాయణ ఎన్నికయ్యారు. నెల్లూరు రామలింగాపురం పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో ప్రత్యర్థి షేక్‌రియాజ్‌పై 223ఓట్ల మెజార్టీతో జె.యల్.నారాయణ విజయం సాధించారు. ఈ సందర్భంగా జె.యల్ మాట్లాడుతూ పార్టీ అభ్యున్నతి కొరకు నిరంతరం పాటుపడుతున్నానని, పార్టీ కొరకు శ్రమించే కార్యకర్తలకు తగిన విధంగా గుర్తింపు ఉంటుందన్నారు. తన గెలుపుకు కృషి చేసిన వారికి జె.యల్. కృతజ్ఞతలు తెలిపారు.

### చంద్రబాబుకు...

## భంగపాటు తప్పదు - పి.అనిల్‌కుమార్



ప్రజాదీవెన కార్యక్రమంలో భాగంగా వైయస్సార్ సీపీ నెల్లూరు నగర అసెంబ్లీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ డా॥ పి.అనిల్‌కుమార్‌యాదవ్ జాకీర్‌హుస్సేన్ నగర్ న్యూకాలనీలో గడపగడపకూ వెళ్ళి కాంగ్రెస్, తెలుగుదేశం కుమ్మక్కు రాజకీయాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆప్రాంతంలోని 101 మంది మహిళలు ఆయనకు మంగళహారతులతో సాదరంగా స్వాగతం పలికారు. ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు కాంగ్రెస్ పార్టీతో కుమ్మక్కై అసెంబ్లీ సమావేశంలో అవిశ్వాస తీర్మానానికి మద్దతు తెలుపకుండా, ప్రజల్లోకి వచ్చి బూటకపు మాటలు చెబుతూ పాదయాత్రలు చేస్తున్నారని అన్నారు. ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న నేటి కాంగ్రెస్ పార్టీ నేతలు ఆనాటి తెలుగుదేశం నేత చంద్రబాబునాయుడ్ని తలపిస్తున్నారని పేర్కొన్నారు. అప్పుడు విద్యుత్ చార్జీలు పెంపుదలకు వ్యతిరేకంగా దివంగతమహానేత డా॥వై.యస్. రాజశేఖరరెడ్డి నాయకత్వంలో ప్రజలు, ప్రతిపక్షాలన్నీ ఏకమై బషీర్‌బాగ్ దగ్గర ధర్నాలు చేస్తే ప్రజల మీద కాల్పులు జరిపిన ఘనత చంద్రబాబు నాయుడుదేనని పేర్కొన్నారు. అటువంటి చంద్రబాబు ఐదువేల కిలోమీటర్ల దూరం మోకాళ్ళమీద నడిచినా గద్దెనెక్కడం కలేనని ఎద్దేవా చేసారు. ఎప్పుడు ఎన్నికలొచ్చినా ప్రజా వ్యతిరేక కాంగ్రెస్‌పార్టీకి, దానికి కొమ్ము కాస్తున్న తెలుగుదేశం పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

కార్యక్రమంలో వైయస్సార్‌సీపీ నేతలు లెక్కల వెంకారెడ్డి గొరాబత్తిన సుబ్బారావు, పి.మధుసూదన్‌రెడ్డి, టి.పెంచలయ్య, సానా శ్రీహరిరెడ్డి, మునీర్, సిద్దిక, అల్లి శోభన్‌యాదవ్, సానా పెదసుబ్బారెడ్డి, సంక్రాంతి కల్యాణ్, ముప్పసాని శ్రీనివాసులు, కోఆర్డినేటర్ పి.నాగరాజు మొదలగువారు పాల్గొన్నారు.

## దిలీప్‌కుమార్ ముఖర్జీ మృతి బాధాకరం

అఖిల భారత గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘ జనరల్ సెక్రటరీ దిలీప్‌కుమార్ ముఖర్జీ మృతి బాధాకరం అని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రాంతీయాధికారి జి.మస్తానయ్య పేర్కొన్నారు. సోమవారం నెల్లూరు దర్గామిట్ట బ్యాంకు ప్రాంతీయ కార్యాలయంలో అధికారులు, ఉద్యోగసంఘాల ఆధ్వర్యంలో దిలీప్‌కుమార్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మస్తానయ్య మాట్లాడుతూ గ్రామీణబ్యాంకు ఉద్యోగుల సంక్షేమానికి ముఖర్జీ చేసిన కృషి శ్లాఘనీయమన్నారు. ఉద్యోగుల సౌకర్యాల కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారుల సంఘం అధ్యక్షుడు సుబ్బారావు, ప్రాంతీయ కార్యదర్శి నరేంద్రరెడ్డి, ఉద్యోగుల సంఘ ప్రాంతీయ కార్యదర్శి ఎన్.వి.రాజు, కేంద్రకమిటీ సభ్యుడు సిహెచ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

17వ వార్షికోత్సవ మరియు విజయ నామ ఉగాది శుభాకాంక్షలు

"A" GRADE MARUTI AUTHORISED SERVICE STATION
MARUTI MOTORS
BORN TO SERVE
Caring for Customers
WE ARE AT YOUR SERVICE FOR THE PAST 24YEARS WITH EXPERIENCED MECHANICS AND MANAGEMENT
OUR SPECILISED SERVICES:
- We under take company Ist, IInd, IIIrd free services with company trained mechanics and fault Diagnise and Engine tuning will be dnee with S.D.T for all Maruti Vehicles.
- Specialised Painting Blowthem Spray Bake Paint Booth.
- Painting for Metallic Vehicles. 100% Colour Matching Guarantee. - SIVAN, SRINU and STAFF
16-111-995, Mini By-Pass Road, Ramalingapuram, Nellore - 3. Ph: 0861 - 2328522, 2330242.

CENTURY PLY | CENTURY LAMINATES | CENTURY VENEERS | CENTURY DOORS
Authorised Distributors: Century Plyboards (I) Limited
MARUTI MARKETINGS
Yours... - V.MOHAN REDDY, 94402 78243
16-2-670, Srinivasa Agraharam, Nellore - 524 001. Ph: 0861 - 2318522. Mobile: 9490471329.

PDF Compressor Free Version



## అందరి అభిమానపాత్రుడు
# ఆంజనేయుడు

• ఘనంగా వీడ్కోలు • ప్రశంసలతో ముంచెత్తిన ప్రజాప్రతినిధులు



ఒక అధికారి సమర్థవంతంగా సేవలు అందిస్తే, ప్రజలు గాని, ప్రజాప్రతినిధులుగాని అతనిని ఎంతగా అభిమానిస్తారనే దానికి ఆదివారం నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో జరిగిన కమీషనర్ టియస్ఆర్ ఆంజనేయులు పదవీవిరమణ సభ పెద్ద ఉదాహరణ. తుమ్మలపెంట సీతారామాంజనేయులు దాదాపు 5ఏళ్ల పాటూ నగరపాలక సంస్థ కమీషనర్‌గా పనిచేసారు. నెల్లూరు కార్పొరేషన్‌కు ప్రత్యేకంగా గిన్నీస్‌బుక్ లాంటిది ఏర్పాటుచేస్తే అందులో మొదట ఎక్కించాల్సిన పేరు ఆంజనేయులదే! ఎందుకంటే ఆయన రాకముందు వచ్చిన కమిషనర్లంతా ఆరేసి నెలలకు తట్టాబుట్టా సర్దుకుని రైలుబండెక్కినవాళ్ళే. ఎందుకంటే నెల్లూరు కార్పొరేషన్ రాజకీయాలు మున్సిపాల్టీ చెత్తకుండీ కంటే కంపు కొడుతుంటాయి. ఈ గబ్బురాజకీయాలలో కూడా ఆంజనేయులు 5ఏళ్ళు పనిచేయడమే కాదు, అన్ని రాజకీయపక్షాల నాయకుల ఆదరణ, అభిమానం పొందగలిగాడంటే అది అతని పనితనమే.

ఆదివారం నాటి ఆయన పదవీ విరమణ సభకు రాష్ట్ర ఆర్ధికశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆంజనేయులు కమీషనర్‌గా నెల్లూరుకు అందించిన సేవలను కొనియాడారు. నెల్లూరులో కమీషనర్‌గా పనిచేయాలంటే ప్రజలను మెప్పించడమే కాదు, మా అన్న ఆనం వివేకానందరెడ్డిని కూడా మెప్పించాలి. ఆనం వివేకానందరెడ్డి రాజకీయాలలో ఖచ్చితంగా వుంటాడు. తాననుకున్నది చేసి తీరాలనుకుంటాడు. అలాంటి వ్యక్తిని కూడా మెప్పించి, ప్రజల ఆదరణ పొందిన అధికారిగా ఆంజనేయులును అభివర్ణించారు. నగర శాసనసభ్యులు ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం, వాకాటి నారాయణరెడ్డి, మాజీమేయర్ భానుశ్రీ, మాజీడిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు, ఇన్‌ఛార్జ్ కమీషనర్ సంపత్‌కుమార్, డిప్యూటీ కమీషనర్ భాగ్యలక్ష్మి, మాజీకార్పొరేటర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆంజనేయులు దంపతులను ఘనంగా సత్కరించారు. నగర ప్రముఖులు, ఇంజనీర్లు, వివిధ రంగాల ప్రజలు పెద్దసంఖ్యలో ఈ సభలో పాల్గొని ఆంజనేయులు దంపతులను సత్కరించడం విశేషం.

# కష్టేఫలి

## కోటంరెడ్డికి అపూర్వ స్వాగతం



కష్టేఫలి అన్నట్టు ఇంటింటికి వైయస్సార్ సీపీని తీసుకెళ్ళేందుకు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో గడపగడపకూ పార్టీ పేరుతో 141రోజుల పాదయాత్ర చేసిన నాయకుడు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి రూరల్ నియోజకవర్గ వైయస్సార్సీపీ కో-ఆర్డినేటర్‌గా నియమితులై ఈనెల 1న నెల్లూరుకు వచ్చారు. హైదరాబాద్ నుంచి నెల్లూరుకు వచ్చిన ఆయనకు నెల్లూరు రైల్వేస్టేషన్‌లో ఊహించని రీతిలో కార్యకర్తలు, నాయకులు, అపూర్వస్వాగతం పలికారు.

భారీసంఖ్యలో తరలివచ్చిన జన సందోహం చేసిన ఆనంద నినాదాలతో ఆ ప్రదేశం మారుమ్రోగింది. మహిళలు సైతం ఎదురేగి హారతులు ఇచ్చి సాదరస్వాగతం పలికారు. అనంతరం ప్రదర్శనగా వచ్చి ఆత్మకూరు బస్టాండు వద్ద వున్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించి, తదుపరి రాజన్న భవన్‌కు చేరుకున్నారు. అక్కడ కూడా అభిమానులు, కార్యకర్తలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వర్గంలో వున్న దివంగత మహానేత రాజశేఖరరెడ్డి దీవెనలతో, జగనన్న, మేకపాటి ఆశీస్సులతో రూరల్ నియోజకవర్గానికి పార్టీ కో-ఆర్డినేటర్‌గా నియమితుడనయ్యానని పేర్కొన్నారు. 141రోజుల పాదయాత్రలో తనను వెన్నంటి ప్రోత్సహించిన పెద్దలు, తనతోపాటు కలిసి అడుగులువేసిన కార్యకర్తలు, ఆదరించిన ప్రజలకు, హారతులు ఇచ్చి దీవించిన అమ్మలకు, అక్కాచెల్లెళ్లకు, రాత్రిబస ఏర్పాటు చేసి భోజనాలు పెట్టిన ప్రతి ఒక్కరికీ పార్టీ తనకిచ్చిన కో-ఆర్డినేటర్ పదవి అంకితమిస్తున్నానన్నారు. సమావేశంలో మాజీమేయర్ పులిమి శైలజ, రూరల్ మండలం కన్వీనర్ పిగిలాం నరేష్‌యాదవ్, మాజీకౌన్సిలర్లు కె.వి.రాఘవరెడ్డి, తాటి వెంకటేశ్వరరావు, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు నరసింహయ్య ముదిరాజ్, మందా బాబ్జీ పాల్గొన్నారు.

**సీన్ రివర్స్:** గతంలో కాంగ్రెస్, ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు నెల్లూరుకు వస్తే కోటంరెడ్డి పెద్దఎత్తున కార్యకర్తలతో రైల్వేస్టేషన్‌కు వెళ్ళి ఘనస్వాగతం పలికేవాడు. కాని ఈరోజు సీన్ రివర్సయ్యింది. ఇంతకాలం ఆయన పడ్డ కష్టానికి కార్యకర్తలే స్వయంగా వెళ్ళి ఆయనకు ఘనస్వాగతం పలకడం విశేషం.



గత నెల 29వ తేదీన నెల్లూరు మూలాపేటలోని శారదాపీఠానికి విచ్చేసిన కంచి కామకోటి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ జయేంద్రసరస్వతి ఆశీస్సులు తీసుకుంటున్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి తనయుడు ఆనం రంగమయూర్‌రెడ్డి తదితరులు

# సాంకేతిక ప్రగతితోనే దేశాభివృద్ధి

సింహపురి సమాచారం

## డాక్టర్ నాయుడమ్మ అవార్డు గ్రహీత డాక్టర్ ఎంవైఎస్ ప్రసాద్



డా॥ ఎంవైఎస్ ప్రసాద్‌కు డా॥ నాయుడమ్మ అవార్డు ప్రదానం

విజ్ఞానం అభివృద్ధి చెందిందంటే మానవ వికాసానికి సరికొత్త దారులు పడ్డట్టే భావించాలి. ప్రపంచమంతా వేగంగా అభివృద్ధి చెందే క్రమంలో భారతదేశం కూడా తనవంతు చలనశీలత ప్రదర్శిస్తూనే వుంది. దానికి కారణభూతులవుతున్న మేథావుల్లో చిరస్మరణీయులుగా ప్రముఖ శాస్త్రవేత్త డా॥ నాయుడమ్మను చెప్పుకోక తప్పదు. ప్రపంచవ్యాప్తంగా జరిగే సైన్సు సదస్సుల్లో పాల్గొంటూ విశేషఖ్యాతి గడిస్తున్న నెల్లూరీయులు "నాయుడమ్మ సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆల్టర్నేటివ్స్" సంస్థ డైరెక్టర్ ఎ.జగదీష్ ఆయన పేరిట నెలకొల్పిన "నాయుడమ్మ అవార్డు" ఈ ఏడాది సతీష్‌ధావన్ స్పేస్ సెంటర్ (షార్) డైరెక్టర్ డాక్టర్ ఎమ్.వై.ఎస్.ప్రసాద్‌ను వరించింది. మార్చి 30న ఆయన నెల్లూరులోని శివం ఇంటర్నేషనల్‌లో ఇందిరాగాంధీ సెంటర్ ఫర్ అటామిక్ రీసెర్చ్ కల్పాకం డైరెక్టర్ డాక్టర్ పి.వాసుదేవరావు చేతులమీదుగా డాక్టర్ నాయుడమ్మ అవార్డు-2013ను డాక్టర్ జగదీష్ సమక్షంలో అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన 18వ నాయుడమ్మ స్మారకోపన్యాసం చేసారు. మన అవసరాలకు వనరులకు, నైపుణ్యాలకు తగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని మనకు మనమే రూపొందించుకోవాలని డా॥నాయుడమ్మ ఉద్బోధించారని, అంతరిక్ష పరిశోధనల వరకు ఆయన సూచనలను తాము ఆచరిస్తున్నామని అన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని భారతదేశాభివృద్ధికి వినియోగిస్తున్న ఇస్రో కృషికి నాయుడమ్మ పురస్కారం ఒక గుర్తింపు అని తాను భావిస్తున్నానన్నారు. డా॥నాయుడమ్మ జీవించి వుంటే ఇస్రో సాధించిన విజయాలను చూసి ఎంతో గర్వించి వుండేవారన్నారు. ఆయన నమ్మిన సిద్ధాంతం, అనుసరించిన మార్గం నేటికీ ఆచరణీయం అని తెలిపారు. సభాధ్యక్షులు కల్పాకం డైరెక్టర్ డాక్టర్ పి.వాసుదేవరావు మాట్లాడుతూ సమాజంతో సంబంధంలేని విజ్ఞానం నిరర్థకమని, మహాపాపమని మహాత్మాగాంధీ అన్నారని తెలిపారు. అయితే అణుశక్తి విషయంలో సామాన్య ప్రజల్లో అనేక అనుమానాలు, అపోహలు ఉన్నాయని, రేడియోధార్మికత వల్ల కలిగే అపార ప్రయోజనాలను సరిగా అర్థం చేసుకోవాలన్నారు. మొదట డాక్టర్ ఎ.జగదీష్ డాక్టర్ నాయుడమ్మకు తనకు గల చిరకాల పరిచయాన్ని గుర్తు చేసుకుంటూ డాక్టర్ నాయుడమ్మ సైంటిస్టులకు సైంటిస్ట్ కాకుండా ప్రజలకు సైంటిస్ట్ అని పేర్కొన్నారు.

# నిప్పో సేవలు పెంచుతాం

• పదవీవిరమణ చేసిన నిప్పో ఆపరేషన్స్ అధ్యక్షులు జి.వి.సుబ్బారావు



సమావేశంలో ప్రసంగిస్తున్న జి.వి.సుబ్బారావు

ప్రజల అవసరార్థం తడలో ఓబుల్‌రెడ్డి ప్రభుత్వాసుపత్రిని నిర్మించినా అక్కడ సరైన వసతులు ప్రజలకు అందడం లేదని, ఈ ఆసుపత్రి నిర్వహణ బాధ్య తను పరిశ్రమకు అప్పగిస్తే అపోలో సహకారంతో స్థానికంగా ఆధునిక వైద్యం అందించేందుకు ప్రయత్నిస్తామని నిప్పో సంస్థ ఆపరేషన్స్ అధ్యక్షులు జి.వి.సుబ్బారావు పేర్కొన్నారు. 33ఏళ్ళు పాటు నిప్పో పరిశ్రమలో వివిధ హోదాల్లో పనిచేసిన సుబ్బారావు పదవీకాలం మార్చిలో ముగియడంతో గత నెల 30వ తేదీ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ తడ నిప్పోలో 500మంది కార్మికుల సహకారంతో నెలకు 5లక్షల బ్యాటరీలను తయారుచేస్తున్నామన్నారు. విద్యుత్ సరఫరా సరిగా లేకపోవడంతో జనరేటర్ వాడకం వల్ల నెలకు 30లక్షలు నుంచి 35లక్షల అదనపు భారం పడుతుందన్నారు. పరిశ్రమ అవసరాలనుగుణంగా త్వరలో సోలార్ పవర్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. సుబ్బారావు స్థానంలో ఫైనాన్స్ ప్రెసిడెంటు ఎం.శంకరరెడ్డి బాధ్యతను చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిఎం మునిరాముడు, డిజిఎం హెచ్ఆర్ మురుగేశన్, డిజిఎం జిపి పద్మనాధన్‌రెడ్డి, హెచ్ఆర్ మేనేజర్ ఎం మోహన్‌రామిరెడ్డి పాల్గొన్నారు.

PDF Compressor Free Version



# ప్రజల సుఖం కోసమే కరెంట్‌ఛార్జీలు

గల్పిక

## భేతాళకథ

పట్టువదలని హైటెక్ విక్రమార్కుడు ఎర్లీమార్నింగ్ ఎయిట్‌థర్టీకల్లా నిద్రలేవాడు. మురళీకృష్ణ హోటల్‌కెళ్లి సాంబార్‌లో ఇడ్లీ వేసుకుని తిన్నాక ఆరోజుకు వళ్లు తోమలేదనే విషయం గుర్తుకొచ్చి మళ్ళీ హోటల్‌కెళ్ళి వళ్లు తోమాడు. తర్వాత మద్రాసుబస్టాండ్‌వద్ద షేర్ ఆటో ఎక్కి పెద్దాసుపత్రికి చేరుకున్నాడు. అక్కడ చూస్తే జనంతో కోలాహలంగా వుంది. పెద్దాసుపత్రిలో ఎప్పుడూ పేషెంట్లు కూడా వుండరు. ఈరోజేంటి ఇంతమంది జనం వున్నారనుకున్నాడు విక్రమార్కుడు మనసులో. సందేహం ఎందుకులే అనుకుని అక్కడున్న ఓ పెద్దమనిషిని పిలిచి... ఏం జరుగుతుందిక్కడ అని అడిగాడు. దానికా పెద్దాయన. ఇప్పుడు ప్రభుత్వ వైద్యకళాశాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయబోతున్నారని చెప్పాడు. అదేదో చూద్దామని చెప్పి విక్రమార్కుడు అక్కడే ఆగాడు. అంతలో ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు వచ్చారు. వైద్యకళాశాల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేసి అనంతరం మాట్లాడ్డం మొదలుపెట్టాడు. చంద్రబాబు 9ఏళ్లలో చేసింది నేను ఒక్క ఏడాదిలోనే చేసాను, అదేంటో తెలుసా? అని ప్రజలను ప్రశ్నించాడు. అప్పుడు సభలో నుండి కోతల కొండయ్య లేచి... 9ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా వుండి చంద్రబాబు పెంచిన కరెంట్ ఛార్జీలను మీరు ఒక్క సంవత్సరంలోనే పెంచారయ్యా అని చెప్పాడు. దాంతో సభలో చప్పట్లు మిన్నంటాయి. తర్వాత కిరణ్‌కుమార్‌రెడ్డి తన పాలనలో చేసిన అద్భుతాల గురించి చెప్తుకుంటూ పోతున్నాడు. స్టేజీమీద ఉక్కపోతగా వుండడంతో దబ్బులశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్టేజీ దిగొచ్చి అక్కడే చెట్టు క్రింద కూర్చున్నాడు. విక్రమార్కుడు ఆయన దగ్గరకెళ్లి... సార్, రోజూ నేను భుజాన వేసుకుని తిరిగే భేతాళుడు ఈరోజు సెలవులో వున్నాడు. ఆ బాధ్యతలు మీరు తీసుకుంటారా అని అడిగాడు. దానికి రామనారాయణరెడ్డి... కొంపతీసి నన్ను కూడా భుజాన వేసుకొని పోతావా ఏంటి... అని అడిగాడు. దానికి విక్రమార్కుడు... మిమ్మల్ని మోసే శక్తి నాకు లేదు. అలా నడుచుకుంటూ పోదాం... నేను కొన్ని సందేహాలు లేవనెత్తుతాను, వాటికి సరిగా సమాధానం చెప్పావో ఇలాగే ఆర్థిక మంత్రిగా వుంటూ ప్రశాంతంగా గడుపుతావు. లేదంటే ముఖ్యమంత్రివై చిత్రహింసలు అనుభవిస్తావని బెదిరించాడు. అందుకు రామనారాయణరెడ్డి ముందు నీ సందేహాలేంటో అడుగు చెబుతాను అని అన్నాడు.

అప్పుడు విక్రమార్కుడు మొదలుపెట్టాడు. 1992లో ప్రజలు సారాను నిషేధించాలంటూ ఉద్యమించారు. ప్రతి గ్రామంలోనూ మహిళలు వీధుల్లోకి వచ్చి సారాకు వ్యతిరేకంగా పోరాడారు. 1994 ఎన్నికల దాకా కూడా మహిళల పోరాటం సాగింది. కాని ఆనాటి కోట్ల విజయభాస్కర్ రెడ్డి ప్రభుత్వం ఆ ఉద్యమాన్ని ఉక్కుపాదంతో అణచివేసింది. సారా పాటలు పెట్టింది. జనం చేత సారా తాగించింది. తర్వాత ఏమైంది. 1994ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ గాలిలో కలిసింది.

2002లో తెలుగుదేశంపార్టీ అధికారంలో వుండింది. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి. నేనేం చేసినా జనం చప్పట్లు కొడుతున్నారనే నమ్మకం పెరిగింది. ప్రజలను చాలా అమాయకులనుకున్నాడాయన. అందుకే కరెంట్ ఛార్జీలను రెండింతలు, నాలుగింతలుగా పెంచాడు. కరెంట్ ఛార్జీలకు వ్యతిరేకంగా ప్రజలు తీవ్ర స్థాయిలో ఉద్యమించారు. కాని చంద్రబాబు లెక్కచేయలేదు. తుపాకులతో కాల్పించి ఆ ఉద్యమాన్ని అణచివేసాడు. దాని ఫలితం... 2004ఎన్నికలలో చంద్రబాబుకు ఘోర పరాభవం.

కళ్లముందు ఈ రెండు సజీవసాక్ష్యాలు ఉదాహరణగా కనిపిస్తున్నా మన ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి మొండిగా ఎందుకు కరెంట్‌ఛార్జీలను పెంచుతున్నట్లు... కరెంట్ కోతలను ఇంత దారుణంగా ఎందుకు విధిస్తున్నట్లు? ఈ సందేహాలకు సమాధానం తెలిసీ కూడా చెప్పకపోయావో ఇంతకుముందే చెప్పినట్లు ముఖ్యమంత్రివై నానా అగచాట్లు పడతావని హెచ్చరించాడు. అప్పుడు రామనారాయణ... ప్రజల కోసమే. ప్రజల కోరిక మేరకే, వారి బాధలు తీర్చడానికే ముఖ్యమంత్రి ఇంతగా కరెంట్ ఛార్జీలను పెంచి, కోతలు విధిస్తున్నాడని చెప్పాడు. ఆ మాటలతో విక్రమార్కుడికి భలే ఆశ్చర్యమేసి... అదెలా అని ప్రశ్నించాడు. ఇదిగో చూడు అంటూ రామనారాయణరెడ్డి తన ల్యాప్‌టాప్‌తీసి డెస్క్‌టాప్ మీదున్న ఓ ఫైల్‌ను ఓపెన్ చేసాడు. స్క్రీన్ మీద దృశ్యాలు రాసాగాయి.

ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి తన ఇంట్లో దిగులుగా కూర్చుని వున్నాడు. అప్పుడే ఆనం రామనారాయణరెడ్డి అక్కడకు వచ్చాడు. ఆయన్ను చూసి... రండన్నా రండి... మా వివేకన్న ఎలా వున్నాడు అని అడిగాడు. ఆయనకేం కట్లు తెంచుకుని పరుగులు తీయడానికి సిద్ధంగా వున్న గుర్రంలా వున్నాడు. మేం ఊ... అనాలే గాని ఇప్పుడు నెల్లూరుకు నడుచుకుంటూ పోతాడు. ఆ సంగతి సరే నువ్వు దిగులుగా వున్నావేంటి అని రామనారాయణరెడ్డి అడిగాడు. దానికి కిరణ్... ఈ సీఎం పోస్ట్ నాకొద్దన్నా, మీరు తీసుకోండన్నా... ఆ స్పీకర్ పోస్టులోనే ఎంతో ప్రశాంతంగా వుండింది అని అన్నాడు. రామనారాయణ అదిరిపడి... అదేంటి కిరణ్ అంత మాటన్నావు. సీఎం పోస్టు అంటేనే నాకు పడదు. దానికి నువ్వే కరెక్ట్, అయినా ఇప్పుడంత కష్టమేమొచ్చిందని అడిగాడు. అప్పుడు కిరణ్ కొన్ని ఉత్తరాలను రామనారాయణ చేతికిచ్చి చదవమన్నాడు. వాటిలో ఒకదానిని ఆయన తెరచి చదవసాగాడు.

మహారాజశ్రీ ముఖ్యమంత్రి గారికి,

ఓ భార్యా బాధితుడు వ్రాసుకున్న మనవి...

టీవీ సీరియల్ అనే భూతం నా ఇంట్లోనే కాదు, నా జీవితంలోకి కూడా ప్రవేశించాక మనశ్శాంతి అనేదానిని పూర్తిగా కోల్పోయాను. మా ఆవిడతో మాట్లాడాలంటే ఇంట్లో కుదరదు. బయట కెళ్ళి సెల్‌కు ఫోన్ చేస్తేగాని మాట్లాడలేను... ఎందుకంటే నేను ఇంట్లో వున్నప్పుడు ఆమె సీరియల్స్ చూడడానికే టైం సరిపోవడం లేదు. ఉదయం 6గంటల నుండే సీరియల్స్ హింస మొదలవుతుంది. 6గంటలకు 'అంతే మొగుణ్ణే తన్నాలి', 7గంటలకు 'ప్రియుడు దిద్దిన కాపురం', 8గంటలకు 'శవలేని మొగుడు లేచిపోయిన పెళ్లాం', 9గంటలకు 'పూతరేకులు-గోడకు మేకులు', 10గంటలకు 'నీకు పిండం పెట్ట', 11గంటలకు 'అమ్మకానికి మొగుడు', 12గంటలకు 'ప్రేమ ఒకరితో పెళ్ళి ఇంకొకరితో'... ఇలా అర్ధరాత్రి ఒంటిగంట వరకు బ్రేకు అనేదే లేకుండా దిక్కుమాలిన సీరియల్స్ వస్తూనే వుంటాయి. ఈ సీరియల్స్ చూసే బిజీలో ఒక్కోసారి మా ఆవిడ భోజనం తినడం మర్చిపోతుంది. తాను తినడం మాటెలావున్నా వంట చేయడం కూడా మర్చిపోతే నేనెన్నోసార్లు హోటల్‌కు పరుగెత్తుకుంటూ పార్శిల్స్ తెచ్చాను. ఇక్కడితో అయిపోయిందా అంటే అదీ లేదు. అర్ధరాత్రి పడుకున్నాక... నా గదిలో పెద్దగా ఏడుపులు పెడబొబ్బలు వినిపిస్తాయి. ఏమైందోనని టెన్షన్‌గా లేచి చూస్తునుగా... మా ఆవిడ ఏడుస్తూ వుంటుంది. దానికి కారణం ముందురోజు జరిగిన సీరియల్స్‌లో సన్నివేశాలు గుర్తుకు తెచ్చుకోవడమే. ఒక్కో సీరియల్‌లో సన్నివేశాన్ని గుర్తుతెచ్చుకుని ఒక్కో గంట ఏడుస్తుంటుంది. ఈ ఏడుపుతోనే తెల్లారుతుంది. మళ్ళీ సీరియళ్ళ భాగోతం మొదలవుతుంది. ఇక నా కుమారుడు, కూతురు వుంటే ఈమధ్య కాలంలో సెల్‌ఫోన్‌లు తప్పించి ఎదురుగా మనిషితో మాట్లాడ్డం చూసి నేనెరుగను. అంతెందుకు ఇంట్లో వున్నప్పుడు క్రింద బెడ్‌రూంలో వున్న నాతో కూడా వాళ్ళు సెల్‌ఫోన్‌లోనే మాట్లాడుతుంటారు. ఈ పరిస్థితులు ఇలాగే వుంటే కొద్దిరోజులకు నేను ఎర్రగడ్డ పిచ్చాసుపత్రిలో చేరడం ఖాయం. ప్రతి ఇంటిలోనూ నాలాంటి బాధితుడు ఒకడుంటాడు. కాబట్టి మమ్మల్ని రక్షించడానికి మీరు ఏదో ఒకటి చేయాలి. చేస్తారని ప్రార్థిస్తూ...

మీ అభిమాని.

ఇంతటితో రామనారాయణ లెటర్ చదవడం పూర్తయ్యింది. మిగతా లెటర్లను కూడా తెరచి చూస్తే అన్నీ ఆ బాపతు లేఖలే! అప్పుడు రామనారాయణ... వీటి గురించి ఏం నిర్ణయం తీసుకుందామని అడిగాడు. దానికి కిరణ్... రాష్ట్రంలో కరెంట్ కోతలు పెంచాలి. కరెంట్ ఛార్జీలు పెంచాలి. జనాలకు టీవీ ఆన్ చేయాలంటే భయంపుట్టాలి. సెల్‌ఫోన్ ఛార్జింగ్ లేకుండా వుండాలంటే కరెంట్ తీయాలి. రాష్ట్రంలో వున్న కోట్లాదిమంది బాధితుల కోసం ఆ పనే చేయబోతున్నానని చెప్పాడు.

ఇక్కడితో ల్యాప్‌టాప్ మీద దృశ్యాలు ఆగిపోయాయి. అప్పుడు రామనారాయణ... ఇప్పుడు చెప్పు విక్రమార్క... కిరణ్ ఛార్జీలు పెంచడం తప్పంటారా అని అడిగాడు. దానికి విక్రమార్కుడు... ముమ్మాటికీ తప్పుకాదు. నా సందేహాన్ని కరెక్ట్‌గా తీర్చావు. ఇక నీ దారిన నువ్వుపో, నా దారిన నేను వెళ్తా అంటూ విక్రమార్కుడు బయలుదేరాడు.

---

# మరపురాని ఉగాది

ఏటూరి నాగేంద్రరావు
కావలి, 74166 65323

ఆశకి శ్వాసపోస్తే ఉగాది
కన్నీటి చుక్క మీద
చిరునవ్వు మెరిస్తే ఉగాది
నెర్రె విచ్చిన నేలకి
చినుకు కురిస్తే ఉగాది!
గుండె చితికిన మనిషికి
గాయం మరిస్తే ఉగాది!
కంటికి కునుకు లేక
పంటకి వుసురు రాక
వొంటికి వులుకుపోక
'రాని' కరెంటు కోసం
కంట్లో దీపాలు వెలిగించుకున్న
వెర్రి రైతన్నకి
ఉచిత కరెంటొస్తే ఉగాది!
పొయ్యిలో పిల్లి లేవక
పిల్లల కడుపునిండక
మనసుకు దిగులు తీరక
గుమ్మానికి ఎండు తోరణమై
ఎదురుచూపులు చూస్తున్న
ఓ పిచ్చితల్లికి మద్యనిషేధం వస్తే ఉగాది!
సరదాలకి చమురు చాలక
అరచేతికి దురద తీరక
ఫైళ్ళకి కాళ్ళు మొలవక
బల్ల సొరుగు నోరు తెరచి
నాలుగు వైపులా చూపు పరిచిన
ఘనమైన అయ్యగారికి
తైలం తైతక్కలాడితే ఉగాది!
అల్లుడి అలకతీరక
కూతురి కాపురం కుదరక
అప్పుకి దాత దొరకక
దిక్కులు చూస్తున్న కన్నతండ్రికి
కొత్త స్కూటరుకి బొట్టుపెడితే ఉగాది!
కెరటం కంచె దాటాక
పడవ పాడెనెక్కాక
పీడకల పచ్చి నిజమై పోయాక
పడుగు పేకలైన వలతో
విలవిల్లాడి పోతున్న
సునామీ బెస్తన్నకి
వంజరం వలలో పడితే ఉగాది!
బడ్జెట్లో మిగులు తేలక
మార్కెట్లో ధరలు తగ్గక
ప్రాజెక్ట్‌లో వాటా దక్కక
ఫారిన్ ట్యూర్లో పెరిగిన కొవ్వుకి
ప్రథమచికిత్స జరుపుకొనే మంత్రికి
ప్రజలంతా వాగ్దానాలని
పూర్తిగా మరిస్తే ఉగాది
మళ్ళీ మళ్ళీ గెలిపిస్తే ఉగాది!

---

ఉగాది ప్రత్యేకం

## కదంబం

### ఉగాది నానీలు

ఎస్.ఆర్.భల్లం
తాడేపల్లిగూడెం, 98854 42642

కాకి గూటికే -
కొమ్మలు కరువైతే...
కోకిల
మాటేమిటి..? పాటేమిటి..!?

పెరటి చెట్టుకి
కేబుల్ కొమ్మలు
మావి మోవిపై
పెందెల మందహాసమా...!?

యాంటినా చిగుళ్ల
ఛానళ్ల చీడలు
కొమ్మల్లో 'కుహుకుహు'
రాగాలా..? రోగాలా..!?

తినగ తినగ వేము
తీపి.. తీపే..
పేటెంటు హక్కుతో
చేదు.. చేదు..!!

చెట్టు పాతదైనా
కొత్త పూలే...
కొత్త ఉగాది -
పాత పంచాంగం విప్పితే..!?

---

## ఉగాది చరిత్ర

కె.వి.నాగేశ్వరరావు

ఉగస్య ఆది ఉగాది అని శాస్త్రోక్తి. ఉగ అంటే నక్షత్ర గమనం అని అర్థం. నక్షత్ర గమనమునకు ఆది అనగా నక్షత్రములు నడక ఆరంభించిన దినమే యుగాది లేక ఉగాది. యుగము అంటే ద్వయం లేదా జంట అని అర్థం. ఉత్తరాయణ, దక్షిణాయన ద్వయంతో కూడిన సంవత్సరం యుగము కావడంతో ఆ యుగానికే 'ఉగాది' అని కూడా వ్యవహరిస్తున్నారు. ఉగాది చైత్ర శుద్ధ పాడ్యమి నాడే ఎందుకు జరపాలి? అంటే, చైత్రశుద్ధ పాడ్యమి నాటి సూర్యోదయవేళ బ్రహ్మదేవుడు విశాలమైన జగాన్ని సృష్టించాడు. కావున చైత్ర శుద్ధ పాడ్యమిని సంవత్సరాదిగా నిర్ణయించినట్లు తెలుస్తున్నది. ప్రకృతిలో నవచైతన్యమప్పుడే ప్రారంభమవుతుంది. కాలగతిని లెక్కించుటకు "చంద్రగతి" అనుకూలమైనది. అందుచేతనే చైత్ర మాసంలో కూడా శుద్ధపాడ్యమి నుండే ఉగాదిగా పరిగణింపవలెనని "వరాహమిహిరుల" వారు తెలిపియున్నారు. మరియు చైత్రశుద్ధ పాడ్యమి రోజునే సూర్యుడు లంకలో అనగా భూమధ్యరేఖపై ఉదయిస్తాడు గనుక దానినే ఉగాదిగా గ్రహించవలయునని భాస్కరాచార్యుల వారు నుడివియున్నారు. మన పూర్వీకులు ఈ యుగ ప్రారంభదినములను ఉగాదిగా ఆరాధించి ఆ దినమునకు 'యుగాది' అని పేరు పెట్టారు. కాలక్రమేణా దానిని విస్మరించి, చైత్ర మాసంలో సంవత్సరం ప్రారంభమైన రోజును 'ఉగాది'గా వ్యవహరింపసాగారు. ఈ ఉగాది పండుగ కేవలం మన భారతదేశానికే కాదు, యావత్ ప్రపంచంలో వేరువేరు పేర్లతో జరుపుకొంటారు. ఉగాది పండుగరోజు తెల్లవారు జామున తలస్నానం చేసి భగవంతునికి నివేదన చేసి ఉగాది పచ్చడి తింటారు. దీనిలో ముఖ్యంగా వేపపువ్వు, మామిడి ముక్కలు, ఉప్పు, గసగసాలు, బెల్లము, చింతపండు, పచ్చిమిరపముక్కలు, నెయ్యి మొదలగు వాటిని చేరుస్తారు. ఈ ఉగాది పచ్చడి మానవునికి నిత్యజీవితంలో ఎదురగు వివిధ అనుభూతులకు ప్రతీక. అన్నిటియందు సమభావన కల్గి దైవదత్తముగా భావించి కష్టసుఖాలను సమంగా పరిగణించి అనుభవించవలెనన్న వేదాంత భావనను స్ఫురింపజేస్తుంది. ప్రజలు ఈ రోజున తిథి, వార, నక్షత్ర, యోగ, కరణములను పంచ(ఐదు) అంగములతో కూడిన పంచాగశ్రవణముచేసి వారి తారాబలమును తెలుసుకొని, రానున్న సంవత్సరము వారి గ్రహచార ఫలమునకు కావలసిన జాగ్రత్తలు ఎట్లు తీసుకొనవలెనో ముందే తెలుసుకుని హెచ్చరిక వహించెదరు. ఈ ఉగాది పంచాగశ్రవణం చేసినా, ఆలకించినా వారికి సూర్యభగవానుడు శౌర్యాన్ని, చంద్రుడు ఇంద్ర సమాన వైభవాన్ని, కుజుడు శుభాన్ని, శని ఐశ్వర్యాన్ని, రాహువు కులాధిక్యతలాంటి శుభాలను కలుగజేస్తారని శాస్త్రం చెబుతోంది. సంవత్సరాది నాటి పంచాంగ శ్రవణం గంగాస్నాన సమఫలాన్ని ఇస్తుందని ప్రతీతి.

ఈ విజయనామ ఉగాది సౌభ్రాతృత్వం ప్రబలి స్వార్థ ద్వేష భావ ప్రవృత్తిని హరించి తెలుగువారి జాతీయ జీవన వికాసానికి అభ్యుదయమార్గం చూపగలదని ఆశిద్దాం.

PDF Compressor Free Version



## మేషం

అశ్వని, భరణి, కృతిక 1 పాదము

ఉద్యోగులకు అదనపు బాధ్యతలు, అధికారుల నుండి వత్తిడి బాగా ఉంటుంది. తండ్రి వర్గ బంధువుల అనారోగ్య వార్తలు తెలుస్తాయి. రావలసిన బాకీలు నిలబడి పోవచ్చును. ఆర్థికంగా కొద్దిపాటి ఇబ్బందులుంటాయి. సంస్థలను, పరిశ్రమలను నిర్వహించే వారు ఋణాలు కొరకు ప్రయత్నిస్తారు. అదనపు ఆదాయ ప్రయత్నాలు విజయవంతం కాకపోవచ్చును.

## వృషభం

కృతిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశీర్ష1, 2పాదాలు

మీ సలహాలు సూచనలు ఇతరులకు ఉపయోగపడి గుర్తింపు గౌరవాలు పొందుతారు. యజమానులకు వర్గాలతో సమస్యలుండవచ్చును. వృత్తిపరంగా అభివృద్ధి, వ్యాపార వర్గాల వారికి ఆర్థికంగా బాగుండి ఆదాయం పెరుగుతుంది. అయితే, అనుకోని ఖర్చులు ఎక్కువగా ఉండవచ్చు. కాబట్టి మితంగా ఖర్చులు పెట్టండి. అందరి సహకారంతో పనులు చక్కబెట్టుకుంటారు.

## మిథునం

మృగశీర్ష 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3పాదాలు

అధికారులు సహాయ సహకారాలు వ్యాపారుల ఉద్యోగులకు ఉంటుంది. శుభకార్యాలు నిర్ణయం కావచ్చును. ఆర్థికంగా బాగుంటుంది. వ్యాపారవర్గాలకు అభివృద్ధి అవకాశాలు దొరకడం, ఆదాయం పెరుగుదల ఉంటుంది. దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు అందు కొంటారు. స్థిరాస్తుల లావాదేవీలందు అనుభవజ్ఞుల సహా కారం తీసుకొంటే మంచిది. ఆరోగ్యం బాగుంటుంది.

## కర్కాటకం

పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేష

కోర్టు పనులు వాయిదా పడవచ్చును. బంధువర్గంతో జాగ్రత్తగా మెలగండి, తగాదాలు వచ్చే అవకాశమున్నది. ఉద్యోగులకు ప్రమోషన్లుండగలవు. క్రొత్త వ్యాపార ప్రయ త్నాలకు, కొత్త కాంట్రాక్టులు టీజులకు అనుకూల సమ యము. వృత్తి వ్యాపారాలలో ఆదాయ వ్యయాలు సరిపో తుంటాయి. అనుకున్న పనులను పట్టుదలతో పూర్తి చేస్తారు. బంధువర్గం నుండి అనారోగ్య వార్తలు వింటారు.

## సింహం

మఖ, పుబ్బ, ఉత్తర 1పాదము

రాజకీయ వర్గాలకు నిరాశ ఉంటుంది. భూములు స్థిరాస్తుల విషయాలలో తొందరవద్దు. వాహనాలు నడపడంలో, యంత్రాలు కరెంటు పనులందు జాగ్రత్త అవసరం. వ్యాపారులు ఉద్యోగులపై అధికారుల దాడులుంటాయి. వృత్తిపరంగా పురోభివృద్ధి ఉంటుంది. వ్యాపారవర్గాలకు క్రొత్త ఆర్థికావకాశాలు, పెట్టుబడులు అవకాశాలుంటాయి. కుటుంబసౌఖ్యము బాగుంటుంది.

## కన్య

ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

ఓపికతో అనుకున్న పనులు సాధిస్తారు. ఉద్యోగ ప్రయత్నాలలో అవకాశాలు దొరుకుతాయి. ప్రయాణాలు, బ్యాంకు పనులలో అప్రమత్తత అవసరము. శుభకార్య ప్రయత్నాలు అనుకూలించగలవు. బంధువులతో జాగ్రత్తగా మెలగండి లేనిచో అభిప్రాయభేదాలు వచ్చే అవకాశం ఉన్నది. వారంలో స్వల్ప అనారోగ్య బాధలుంటాయి. పరీక్షలు సమర్థవంతంగా వ్రాస్తారు.



బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు
బాలాజీనగర్, నెల్లూరు

## రాశి - మీ వాసి

తేది. 05.4.2013 నుండి
తేది. 11.4.2013 వరకు

ఈ వారం మేషంలో కేతువు, వృషభంలో గురువు, తులలో శని రాహువులు, మకర కుంభమీనరాశులలో చంద్రుడు, కుంభంలో బుధుడు, 9వతేది నుండి మీనంలో బుధుడు, మీనంలో రవికుజశుక్రులు, 10వతేది నుండి మేషంలో కుజుడు సంచరిస్తారు.

### పంచాంగము :

తేది 11 గురువారం విజయసంవత్సర ప్రారంభము. ఉగాది పర్వదినము

శుక్రమౌఢ్యమి జరుగుచున్నది.

### ఫాల్గుణమాస కృష్ణపక్ష తిథులు

| | | | |
|---|---|---|---|
| తేది. 05 | శుక్ర | దశమి | రా॥ గం.7.09వు॥ |
| తేది. 06 | శని | ఏకాదశి | సా॥ గం.5.24వు॥ |
| తేది. 07 | ఆది | ద్వాదశి | సా॥ గం.4.04వు॥ |
| తేది. 08 | సోమ | త్రయోదశి | సా॥ గం.3.05వు॥ |
| తేది. 09 | మంగళ | చతుర్దశి | సా॥ గం. 2.36వు॥ |
| తేది. 10 | బుధ | అమావాస్య | సా॥ గం. 2.37వు॥ |

### విజయ సంవత్సర చైత్రమాస శుక్ల పక్ష తిథులు

| | | | |
|---|---|---|---|
| తేది. 11 | గురు | పాడ్యమి | సా॥ గం. 3.09వు॥ |

## తుల

చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

ఉద్యోగులు అధికారులతో పబ్లిక్‌తో జాగ్రత్తగా మెల గండి. శుభకార్య ప్రయత్నాలలో ఆలస్యం జరుగుతుంది. వస్తు వాహన రిపేర్లు, డబ్బు ముఖ్య కాగితాలు కనపడక వెతుకుకొనడం జరుగుతుంది. ఏ పనిలోనైనా వెంటనే నిర్ణయాలు తీసికొనలేని స్థితి ఉంటుంది. విద్యార్థులు పరీక్ష లకై మరింత కృషి అవసరం. ఆరోగ్యం జాగ్రత్త. కొంత ఆర్థిక ఇబ్బందులుండినా ఆదాయము లోపముండదు.

## వృశ్చికం

విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

కోర్టు కేసులందు కొంత అనుకూలత, రావలసిన బాకీలు లభించడం జరుగుతుంది. వస్తు లాభం, విద్యా ర్థులు పరీక్షలలో దక్షత బాగుంటుంది. ఉదరకోశ రుగ్మ తలుండవచ్చును. ప్రభుత్వ అనుమతులు, పర్మిట్లలో అను కూలత బాగుంటుంది. ఉద్యోగులకు అదనపు బాధ్యతలు, అధికారుల సహకారం బాగుంటుంది. చెప్పదలచిన విషయాలను సున్నితంగా చెప్పండి.

## ధనుస్సు

మూల, పూర్వాషాఢ, ఉ.షాఢ 1 పాదము

పనులు సవ్యంగా జరుగుతున్నా అసంతృప్తి ఉం టుంది. అనవసర విషయాలలో తలదూర్చకండి. అప్పులు హామీలు ఇవ్వడం చేపట్టవద్దు. ఆర్థికంగా బాగుండి, ఆదాయం తృప్తికరంగా ఉన్నా అప్పుడప్పుడు స్వల్ప ఆర్థిక సమస్యలుంటాయి. ఉదరకోశ బాధలుంటాయి. విద్యార్థులు పరీక్షలపై తీక్షణంగా దృష్టిపెట్టండి. స్థిరాస్తుల నుండి రాబడి, షేర్లపై లాభాలుంటాయి.

## మకరం

ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1, 2 పాదాలు

ఆరోగ్య విషయంలో, ఆహార విషయంలో జాగ్రత్త అవసరం. వృత్తి వ్యాపారాలలో ఒడుదుడుకులను సర్దు బాటు చేసుకొని, కొత్త ఆర్థిక ప్రయత్నాలకు కృషిచేస్తారు. ఉద్యోగార్థులకు చిరు అవకాశాలు దొరకగలవు. విద్యా ర్థులు పరీక్షలలో ఏకాగ్రత ప్రదర్శిస్తారు. కుటుంబసౌఖ్యం బాగుంటుంది. అనుకున్న పనులు సవ్యంగా జరుగుతూ అందరి సహకారం పొందుతారు.

## కుంభం

ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష, పూ.భాద్ర 1,2,3 పాదాలు.

ప్రభుత్వ అనుమతులు, క్రొత్త కాంట్రాక్టులు లభించ గలవు. ఋణ ప్రయత్నాలు చేసే వారికి అనుకూలత ఉన్నది. వ్యవహారాలను కరుకుగా కాకుండా సున్నితంగా నిర్వహించడం మంచిది. వృత్తిపరంగా ప్రాచుర్య ప్రాము ఖ్యతలు, వ్యాపారవర్గాలకు మంచి ఆర్థికావకాశాలు దొరు కుతాయి. ఆదాయం పెరుగుతుంది. విద్యార్థులు ప్రతిభను ప్రదర్శిస్తారు. ఆరోగ్యం బాగానే ఉంటుంది.

## మీనం

పూర్వాభాద్ర 4 పాదం, ఉ.భాద్ర, రేవతి

ఆదాయం తృప్తికరం. గృహమార్పు ప్రయత్నాలు, స్థిరాస్తులు ఏర్పరచుకొనే ప్రయత్నాలు చేస్తారు. బంధు వర్గంతో సామరస్యంగా మెలగడం మంచిది. చేపట్టిన పనులను సమర్థవంతంగా నిర్వహిస్తారు. వ్యాపార వర్గాలకు చిన్న ఆర్థిక ఇబ్బందులుంటాయి. వృత్తి పరంగా ప్రాచుర్యం పొందుతారు. క్రీడా కళా సాంకేతిక శాస్త్ర రంగాల వారికి ప్రాముఖ్యత గుర్తింపు ఉంటుంది.

# 50 కుటుంబాలు వైయస్సార్ సిపిలో చేరిక



వైయస్సార్ సిపి జిల్లా కన్వీనర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి సమక్షంలో వెంకటాచలం మండలం చెముడుగుంట గ్రామంలో కాంగ్రెస్, తెలుగుదేశంపార్టీలకు చెందిన దాదాపు 50కుటుంబాలు ఇటీవల వైయస్సార్‌సిపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులు విజయఢంకా మ్రోగించి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. కుంచె శీనయ్య, దుంపాల మన్మథకుమార్, నిరంజన్‌రెడ్డి, వాసిధర్‌రెడ్డి, గంగాల శంకరయ్య, నిడిగుంట వెంకటేశ్వర్లు, శంకర్‌రెడ్డి, ముత్యాల నారాయణలకు కాకాణి పార్టీ కండువాలు కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో వెంకటాచలం మండలం కన్వీనర్ కర్రావుల చెంచుకృష్ణయ్య, పామూరు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అవయవ దానాలపై

# అవగాహనా సదస్సులు

అవయవ దానాలపై అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నట్లు సైకాలజిస్ట్ మేనేజ్‌మెంట్ ట్రైనర్ డా॥వి.సురేష్‌బాబు తెలిపారు. గతనెల 30న నెల్లూరులో విలేకర్ల సమావేశంలో సురేష్‌బాబు మాట్లాడుతూ సమాజసంక్షేమం కోసం ప్రజలకు నేత్ర దానం, రక్తదానం, అవయవ దానాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. మరణానంతరం తన నేత్రాలను, శరీరాన్ని నారాయణ వైద్య కళాశాలకు దానం చేసినట్లు తెలిపారు. జిల్లాలో తొలిసారిగా స్నేహ కౌన్సిలింగ్ అండ్ హెచ్‌ఆర్డీ సెంటర్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కేంద్రం ద్వారా మానసిక సమస్యలతో బాధపడుతున్న వారికి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేటు రాజ గోపాలచారి, వై.వి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.


# అనుమానంతో యువకుడి హత్య

వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడనే అనుమానంతో యువకుడ్ని హత్యచేసిన సంఘటన నెల్లూరు నజీర్‌తోటలో ఇటీవల చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే కొణిదల రమణమ్మ, వీరయ్య దంపతులకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు కొణిదల విజయసాయి (23) ఉన్నారు. వీరయ్య పదేళ్ళ క్రితం చనిపోవడంతో రమణమ్మ కుటుంబాన్ని పోషిస్తూ ఇద్దరు ఆడపిల్లలకు వివాహం చేసింది. కుమారుడు విజయసాయికి హోంనీడ్స్ వ్యాపారం పెట్టించింది. ఈ నేపథ్యంలో నజీర్‌తోటకు చెందిన కుందా అనురాధ వద్ద విజయసాయి 10వేలు అప్పు తీసుకున్నాడు. అప్పటి నుంచి ఆమె ఇంటికి వెళుతూ చనువుగా వుంటూ ఉన్నాడు. హోంనీడ్స్‌లో నష్టం రావడంతో నెల్లూరులో ఓ పెట్రోలు బంకులో పనిచేస్తున్నాడు. కుందా అనురాధతో కోడూరు పాతపట్టపుపాళెంకు చెందిన కోలంగారి రామచంద్రయ్య అనే వ్యక్తి గత ఏడేళ్ళుగా సహజీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో గత నెల 31న అర్ధరాత్రి అనురాధ ఇంటి వద్ద విజయసాయి ఉండడంతో రామచంద్రయ్య చూసి గొడవపడినట్లు తెలుస్తోంది. కొంతసేపటికి విజయసాయి ఇంటిపై నుంచి కిందపడి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. వెంటనే నారాయణలో చేర్చి అనంతరం మెరుగైన చికిత్స కోసం చెన్నై గ్లోబల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ విజయసాయి ఆదివారం సాయంత్రం మృతిచెందాడు.

ఈ మేరకు బాధిత కుటుంబసభ్యులు రెండవ నగర పోలీసులకు ఫిర్యాదు చేసారు. పోలీసులు రామచంద్రయ్య, అనురాధలను అదుపులోకి తీసుకుని కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రెండవ నగర సిఐ కోటారెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.




వధువు కావలెను — పెళ్లి సంబంధాలు — వరుడు కావలెను



1. 1981 నవంబరు 15 జననం. ఎత్తు 5'9". చదువు బి.ఇ(ఎలక్ట్రానిక్స్&ఎలక్ట్రికల్స్). ఉద్యోగం సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్ అనలిస్ట్ (కాలిఫోర్నియా), అమెరికా. ఆస్థివాటా 20కోట్లు. ఉన్నతమైనరెడ్డి ఉద్యోగకుటుంబం. స్వస్థలం మహబూబ్‌నగర్‌జిల్లా.
2. 1980 జూలై 9 జననం. ఎత్తు 6". చదువు యం.టెక్. ఉద్యోగం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కంపెనీ. మైండ్‌ట్రీ లిమిటెడ్, చెన్నై. ఆస్థివిలువ 5కోట్లు. ఉన్నతమైన రెడ్డి వ్యవసాయ కుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా.
3. 1974 సెప్టెంబరు 21 జననం. ఎత్తు 5'6". చదువు యం.ఏ, యల్.యల్.బి. వృత్తి గ్యాస్‌ఏజన్సీ, ఆస్థివిలువ 25కోట్లు. ఉన్నతమైనరెడ్డి ఉద్యోగకుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా.
4. 1986 జనవరి 9 జననం. ఎత్తు 5'10". చదువు బి.టెక్(కేరళ), యం.బి.ఏ(ఢిల్లీ). ఉద్యోగం. ఆస్థివిలువ 5కోట్లు. ఉన్నతమైనరెడ్డి ఉద్యోగకుటుంబం. స్వస్థలం ప్రకాశంజిల్లా.
5. 1980 ఏప్రిల్ 30 జననం. ఎత్తు 5'8". చదువు యం.బి.ఏ వృత్తి వ్యాపారం. ఆస్థివిలువ 30కోట్లు. ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. స్వస్థలం చిత్తూరుజిల్లా. ప్రస్తుత నివాసం హైదరాబాద్.
6. 1987 మార్చి 5 జననం. ఎత్తు 5'3". చదువు యం.ఫార్మసీ. ఆస్థివాటా 4కోట్లు. ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. స్వస్థలం చిత్తూరుజిల్లా.
7. 1981 మార్చి 1 జననం. ఎత్తు 5'4". చదువు యం.సి.ఏ. ఉద్యోగం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. 1గేట్‌గ్లోబల్‌సొల్యూషన్స్ బెంగుళూరు. ఉద్యోగం వర్జీనియా అమెరికా. ఉన్నతమైనరెడ్డి ఉద్యోగకుటుంబం. స్వస్థలం తిరుపతి ఆస్థివాటా 3కోట్లు.
8. 1982 డిసెంబరు 18 జననం. ఎత్తు 5'2". చదువు బి.టెక్(కంప్యూటర్స్), వరంగల్.యం.యస్(కంప్యూటర్స్). ఉద్యోగం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్(ఓహియో) అమెరికా. ఉన్నతమైనరెడ్డి వ్యవసాయ కుటుంబం. ఆస్థి విలువ 2కోట్లు. స్వస్థలం నెల్లూరుజిల్లా.
9. 1990 ఏప్రిల్ 21 జననం. ఎత్తు 5'4". చదువు బి.టెక్(ఇ.సి.ఇ) గోల్‌మెడలిస్ట్, యం.టెక్(ఐ.ఐ.టి) ఖరగ్‌పూర్. ఉద్యోగం ఆస్థివిలువ 3కోట్లు. స్వస్థలం చిత్తూరు జిల్లా. ఉన్నతమైన రెడ్డి వ్యాపారకుటుంబం.
10. 1989 ఆగష్టు 20 జననం. ఎత్తు 5'4". చదువు బి.టెక్(కంప్యూటర్స్). ఉద్యోగం హైదరాబాద్. ఉన్నతమైన రెడ్డి వ్యాపారకుటుంబం. ఆస్థివాటా 5కోట్లు. స్వస్థలం అనంతపూర్‌జిల్లా. ప్రస్తుతనివాసం హైదరాబాద్.

వివరాలకు: కొండూరు హరినారాయణరెడ్డి, 25-9-413, పోస్టల్‌కాలనీ, ఆంధ్రకేసరినగర్, నెల్లూరు - 4.
98480 34522
94406 39460.
పోస్ట్‌బాక్స్ నెం.4. C/o. లాయర్ జాతీయ తెలుగు వారపత్రిక, ప్లాట్ నెం. 1 & 2. మెయిన్‌రోడ్డు, మాగుంట లే-అవుట్, నెల్లూరు - 3.

PDF Compressor Free Version



# గూడూరు డివిజన్ వార్తలు

## సమస్యలను పరిష్కరించడమే ఇందిరమ్మబాట లక్ష్యం



కిరణ్, బొత్సలను గజమాలతో సత్కరిస్తున్న పనబాక దంపతులు

ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకోవడమే ఇందిరమ్మబాట లక్ష్యమని సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గూడూరు మండలం గోగినేనిపురం సమీపంలో ఉన్న ఎస్ఎంఎ కళ్యాణ మండపంలో మంగళవారం ఆయన స్వయం సహాయక సంఘ సభ్యులతో ఇష్టా గోష్ఠి నిర్వహించారు. సమాఖ్య అధ్యక్షురాలు కల్పలత, యానాది సమాఖ్య అధ్యక్షురాలు కృష్ణవేణితో సీఎం ఇష్టాగోష్ఠి నిర్వహించారు. ప్రభుత్వ పథకాల నిర్వహణతీరు, వాటి ద్వారా ప్రజలు పొందే లబ్ధి తదితర విషయాలపై వారితో చర్చించారు. అనంతరం సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలను ఏమేరకు అందుతున్నాయో ఇందిరమ్మబాట ద్వారా తెలుసుకుంటున్నామన్నారు. 9ఏళ్ళ టీడిపి పాలనలో బీసీల కోసం 1600కోట్లు ఖర్చు చేస్తే ఏడాదిలోనే కాంగ్రెస్‌పార్టీ 4700 కోట్లు ఖర్చు చేసిందన్నారు. చౌకదుకాణాల్లో 9రకాల వస్తువులు రూ.185కే అందించనున్నట్లు తెలిపారు. కేంద్రమంత్రి పనబాక లక్ష్మి మాట్లాడుతూ వడ్డీలేని రుణాలు ఇచ్చి మహిళలకు ఆర్థికంగా వారి కాళ్లపై వాళ్లు నిలిచేలా చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి ఆనం రామనారాయణరావురెడ్డి మాట్లాడుతూ వడ్డీలేని రుణాల దాత కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఎంపి చింతామోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 70వేల చెరువుల్లో 7కోట్ల జలసంపద ఉందని తెలిపారు. ఆ సంపదను మహిళా సంఘాలకు ఇచ్చి వారి అభ్యున్నతికి కాంగ్రెస్‌ప్రభుత్వం కృషి చేయాలన్నారు. కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పనబాక కృష్ణయ్య మాట్లాడుతూ గూడూరు ప్రాంతానికి రెసిడెన్షియల్ స్కూల్ లేక చాలాకాలంగా ఇక్కడి విద్యార్థులు దూరప్రాంతాల్లో చదవాల్సి వస్తుందని ఇక్కడ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేయాలని సీఎంను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రమంత్రులు బొత్స సత్యనారాయణ, బాలరాజు, బసవరాజుసారయ్య, మాణిక్యవరప్రసాద్, ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, గీతారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి, మాదాసు గంగాధరం, నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఏపీసీ ఛైర్మెన్ బాబురెడ్డి, మల్లికార్జునరెడ్డి, ఎల్ల శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించండి...అభివృద్ధిచేసి చూపిస్తా

### వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త బాలచెన్నయ్య వెల్లడి



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్సీ సమన్వయకర్త బాలచెన్నయ్య


నేను మీలో ఒకడిని, ఈ ప్రాంత సమస్యలు క్షుణ్ణంగా తెలిసినవాడిని పార్టీ అధిష్టానం ఆదేశించి పార్టీ టికెట్ తనకు ఇస్తే నియోజకవర్గ ప్రజలు ఆదరించి గెలిపించినట్టయితే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మాజీ జడ్పీ ఛైర్మెన్ సి.బాలచెన్నయ్య అన్నారు. గతనెల 30న గూడూరు అంబేద్కర్ భవనంలో పార్టీ కార్యకర్తలతో పరిచయ కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డితో తనకున్న పరిచయాలను ఆయన నెమరువేసుకొన్నారు. గూడూరు అసెంబ్లీ నియోజకవర్గానికి తనను, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ పాశం సునీల్‌కుమార్‌ను సమన్వయకర్తలుగా పార్టీ అధిష్టానం నియమించిందని, వచ్చే శాసనసభ ఎన్నికల్లో అధిష్టానం గూడూరు నియోజకవర్గానికి టికెట్ కేటాయిస్తే తనను గెలిపించి మీవాడిని చేసుకోవాలని ఆయన కోరారు. నియోజకవర్గంపై తనకు పూర్తి అవగాహన ఉందని, ఇకపై అన్ని గ్రామాల్లో పర్యటించి అక్కడి సమస్యలను తెలుసుకుని సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టి ప్రజల మనిషిగా కీర్తి గడించారని, ఆ మహానుభావుడి ఆశయాలను నెరవేర్చడానికి పార్టీని స్థాపించిన ఆయన తనయుడు జగన్మోహన్‌రెడ్డిని అధికార పార్టీ 11నెలలుగా జైలులో పెట్టడం అన్యాయమన్నారు. ఇందువల్ల జనాల్లో జగన్మోహన్‌రెడ్డి పై అభిమానం పెరుగుతుంది తప్ప తరగదని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా జనాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వెంటే ఉన్నారన్నారు.

వైఎస్ఆర్ పార్టీ నాయకుడు చీకిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ అమలుచేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. మాజీ కౌన్సిలర్ తాళ్వూరు శ్రీనివాసులు, వాకా శ్రీధర్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పోచారెడ్డి శ్రీధర్‌రెడ్డి, దువ్వూరు మధుసూదనరెడ్డి, యుగంధర్‌రెడ్డి, వెంకట శేషారెడ్డి, రాధా కృష్ణారెడ్డి, చీకిరెడ్డి రాధారెడ్డి, దుద్దా శివకుమార్‌రెడ్డి, సుబ్బయ్య, పుల్లయ్య, ప్రసాద్, ఈశ్వరయ్య, పాల్, సుబ్రహ్మణ్యం, నాగ రాజు, భవానీ పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన ముత్యాలమ్మ జాతర

చిల్లకూరు మండలంలోని తూర్పు కనుపూరు ముత్యాలమ్మ అమ్మవారి జాతర మంగళవారం వైభవంగా ప్రారంభమైంది. ఆదివారం ఘటంపోసి పొలిమేరల్లో పొలిచల్లి జాతరకు ఆహ్వానించి జాతర ప్రారంభించారు. ఉగాదికి వారంరోజుల ముందుగా జాతర ప్రారంభం కావడం ఆనవాయితీ. లక్షలాది రూపాయలు వెచ్చించి మౌలిక వసతులు కల్పించారు. ఆలయ ప్రాంగణం ఇరువైపులా పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. స్నానపుగదులను, మరుగుదొడ్లను, త్రాగునీటి వసతి, జనరేటర్లు, ఆలయం చుట్టూ విద్యుత్‌దీపాలంకరణలతోపాటు భారీ పోలీస్ బందోబస్తు, పోలీస్ అవుట్‌పోస్టులు ఏర్పాటుచేసి మద్యం అమ్మకాలు జరపకుండా నిషేదించడం జరిగింది. ఆలయ కార్యనిర్వాహణాధికారి అవుల వెంకటేశ్వర్లు జాతర కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు.


లాయర్ జాతీయ వారపత్రిక
తమ గూడూరు శాఖను ప్రారంభించి 3 సంవత్సరాలు
పూర్తిచేసుకున్న సందర్భంగా
మా హృదయపూర్వక శుభాకాంక్షలు.



కొణిదల మునిగిరీష్
గూడూరు కాంగ్రెస్ నాయకులు


# మూ'వీ'క్షణం

## డబుల్ ధమాకా




రెండు చేతులా సంపాదనంటే ఇదేనేమో! నితిన్ హీరోగా నటిస్తున్న 'గుండెజారి గల్లంతయ్యిందే' సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్నందుకు నిత్యమీనన్ పారితోషికం తీసుకుంది. ఇదే సినిమాలో ఓ పాట కూడా ఆమె పాడింది. దీనికీ ప్రత్యేకంగా పారితోషికం తీసుకుంది. ఈ పాట సక్సెస్ అయితే నిత్యమీనన్‌కు ఇకముందు ప్రతి సినిమాలోనూ డబుల్‌ఛాన్సులుంటాయి.



## అక్కడా ప్రిన్సే

ప్రిన్స్ మహేష్ కర్ణాటకలోనూ హవా కొనసాగిస్తున్నాడు. అతని ప్రస్తుతం చిత్రం సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కబోతుంది. ఆ సినిమా కర్ణాటక హక్కుల కోసం చాలామంది బయ్యర్లు ఎక్కువ మొత్తం ఆఫర్ చేస్తున్నారు. కాగా నాలుగున్నర కోట్లకు ఆర్ఎన్ఆర్ ఫిలిమ్స్ అనే సంస్థ ఈ హక్కులను సొంతం చేసుకున్నట్లు తెలుస్తుంది. ఒక తెలుగు సినిమాకు కర్ణాటకలో పలికిన అత్యంత ఎక్కువ ధర ఇదే. ఈ సంస్థే గతంలో 'దూకుడు' హక్కులను కొనుగోలు చేసింది. కృతిసనన్ ఈ సినిమాలో హీరోయిన్.



## అల్లు వద్దు.. శిరీష్ ముద్దు

అల్లు అర్జున్ తమ్ముడు శిరీష్ తన మొదటి సినిమా 'గౌరవం'తో ఈ వేసవిలో తెరమీదకు రాబోతున్నాడు. శిరీష్ తన ట్విట్టర్‌లో ఒక ఆసక్తికర విషయాన్ని పోస్ట్ చేసాడు. తన ఇంటిపేరు 'అల్లు'తో పాపులర్ కావాలనుకోవడం లేదు. తన పేరైన శిరీష్‌తోనే ఎక్కువగా పరిచయం కావాలనుకుంటున్నాడు. మీడియాను కూడా ఆ విధంగానే ప్రచారం చేయమని కోరుకుంటున్నాడు ఈ యువనటుడు.



## కోటిన్నర పాట

చిరంజీవి మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ నాయామీకేర్, శ్రద్ధాదాస్ హీరోహీరోయిన్‌లుగా నటిస్తున్న 'రేయ్' చిత్రంలో 8నిముషాల క్లైమాక్స్ సాంగ్‌ను డిజైన్ చేసారు. హైదరాబాద్‌లోని అన్నపూర్ణా స్టూడియోలో వేసిన 7 యకరాల సెట్టింగ్‌లో ఈ పాట చిత్రీకరణ జరుగుతుండగా కేవలం ఈ పాట కోసం కోటిన్నర రూపాయలు ఖర్చు చేయడం విశేషం. బొమ్మరిల్లు పతాకంపై వై.వి.యస్.చౌదరి దర్శకత్వంలో ఈ సినిమా వస్తుంది. ప్రేమ్ రక్షిత్ నృత్య దర్శకత్వంలో ఈ పాటను 20 రోజులపాటు చిత్రీకరించబోతున్నారు. ఈ సినిమా క్లైమాక్స్‌లో ఎటువంటి ఫైటింగ్‌లు వుండవని, దానికి బదులుగా అంత కంటెంట్‌ని, భావోద్వేగాలను మిళితం చేస్తూ 8నిమిషాల పాటను రూపొందించామని దర్శకుడు చౌదరి తెలిపారు.

## అమీ డాల్ఫిన్

రామ్‌చరణ్ పక్కన 'ఎవడు' సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న అమీజాక్సన్ ఒక జంతువును దత్తత తీసుకోవాలనుకుంది. అయితే కుక్కల్ని, పిల్లుల్ని కాకుండా కొంచెం కొత్తగా వుండాలని ఒక డాల్ఫిన్‌ని ఆమె దత్తత తీసుకుంది. న్యూ ఇయర్ వేడుకలకు మెక్సికోకు వెళ్ళినప్పుడు ఆమె డాల్ఫిన్‌తో ప్రేమలో పడ్డట్లు చెప్పుకొచ్చింది.



PDF Compressor Free Version




# గ్లోబల్ ఆసుపత్రిలో అత్యాధునిక క్యాన్సర్ పరికరం

--- ప్రముఖ జీర్ణకోశ వ్యాధుల నిపుణులు డా॥కె.రవీంద్రనాథ్ ---

చెన్నై గ్లోబల్ ఆసుపత్రిలో వచ్చే నెల త్వరితగతిన క్యాన్సర్‌ను గుర్తించే దాదాపు 22కోట్లు రూపాయలు విలువచేసే అత్యాధునిక పరికరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు గ్లోబల్ ఆసుపత్రుల ఛైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, ఆసియా పసిఫిక్ మోటివేటర్ ప్రముఖ జీర్ణకోశవ్యాధుల నిపుణులు డా॥ కంచర్ల రవీంద్రనాథ్ పేర్కొన్నారు. సోమవారం నెల్లూరులోని ఒక హోటల్‌లో విలేకర్లతో మాట్లాడుతూ ఈ అత్యాధునిక క్యాన్సర్ పరికరం కేవలం రెండునిమిషాల్లో క్యాన్సర్ వ్యాధిని గుర్తిస్తుందన్నారు. ఆర్గాన్, బ్రెయిన్, లివర్, లంగ్స్ తదితర అవయవాలలోని క్యాన్సర్ లక్షణాలను గుర్తిస్తుందని ఈ విభాగాలకు సంబం ధించి గ్లోబల్‌లో ప్రత్యేక నిపుణులైన డాక్టర్లు అందుబాటులో వున్నారన్నారు. ఈ పరికరం దేహంలోని ఇతర భాగాలకు ఏవిధమైన హాని చేయకుండా, సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా పనిచేస్తుందన్నారు. ఇతర ఆసుపత్రులలో మందులకు, శస్త్ర చికిత్సలకు నయంకాని ఎన్నో కేసులు గ్లోబల్ ఆసుపత్రిలో నయంచేశామన్నారు. అన్ని రకాల వ్యాధులకు సంబంధించి గ్లోబల్‌లో మెరుగైన చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు. భారతదేశంలో గ్లోబల్ ఆసుపత్రులు 9 ఉన్నాయని అందులో హైదరాబాద్‌లో 3, బెంగుళూరులో 4, చెన్నైలో ఒకటి, ముంబాయిలో ఒకటి ఉన్నాయన్నారు. రాబోవు మూడు సంవత్సరాల్లో కోల్‌కతా, ఢిల్లీలో గ్లోబల్ ఆసుపత్రులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆ తర్వాత మూడేళ్ళలో విదేశాల్లో సైతం గ్లోబల్ ఆసుపత్రులను నిర్మిస్తున్నట్లు తెలిపారు. నెల్లూరు నగరంలో త్వరలో ఏర్పాటుచేసే గ్లోబల్ ఆసుపత్రిలో తన తండ్రి కంచర్ల శేషయ్య జ్ఞాపకార్థం ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద మధ్యతరగతి ప్రజలకు లాభాపేక్ష లేకుండా ఉత్తమ వైద్యాన్ని అందిస్తామన్నారు.

ఈ సమావేశంలో పాల్గొన్న ప్రముఖ కవి పెరుగు రామకృష్ణ తను రచించిన 'పూలమ్మిన ఊరు' తెలుగు పుస్తకాన్ని డా॥రవీంద్రనాథ్‌కు అందజేశారు.



డా॥ రవీంద్రనాథ్‌కు 'పూలమ్మిన ఊరు' కవితా సంపుటిని అందజేస్తున్న కవి పెరుగు రామకృష్ణ

# ఆదుకోవడంలో పోటీపడాలి

తమిళనాడు గవర్నర్ కె.రోశయ్య

అనుభవం ద్వారా లభించే జ్ఞానం అపారమైనది. అందుకే పెద్దల మాట చద్దిమూట అన్నారు. వయసురీత్యా మంచి పరిణితి సాధించిన తమిళనాడు గవర్నర్, మాజీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య తన అనుభవసారంతో ఆర్యవైశ్య సోదరులకు కొన్ని మంచి సూచనలు చేసారు. అవి వారికొక్కరికేకాదు ప్రతి సంఘ బాధ్యులు స్వీకరించి, అనుసరించవలసినవి. విషయాని కొస్తే ఈనెల 2న నెల్లూరు లక్ష్మీపురంలోని ఎస్‌బిఎస్ కల్యాణ మండపంలో జిల్లా అర్బన్ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవం ఆర్యవైశ్య భవన నిర్మాణ శిలాఫలకం ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభలు, సన్మానాల ఆర్భాటాలతో సరిపెట్టుకోకుండా సంఘ నాయకులు నిరుపేదలైన ఆర్యవైశ్యులకు చేయూతనివ్వాలని సూచించారు. ఆపన్నులను ఆదుకోవడంలో పోటీపడాలని పేర్కొన్నారు. వైశ్యులు అగ్రవర్ణాల జాబితాలో వుండడంతో పేదవైశ్యులకు ఎటువంటి ప్రభుత్వ సాయం అందే పరిస్థితి లేనందున వారి అవసరాలు గమనించి ఆర్యవైశ్య సంఘం తగు సేవలందించాలని హితవు పలికారు. ఈ మాటలు ఆర్యవైశ్య సంఘం మాత్రమే కాకుండా ప్రతి ఒక్క అగ్రవర్ణ సంఘాలు, పెద్దలు గుర్తెరిగి తమ వర్ణంలో పేదలకు సాయ మందిస్తే ఎంతో మంచిది.

ఈ సమావేశంలో జిల్లా అర్బన్ ఆర్యవైశ్య సంఘంతో పాటు విభాగాలైన మహిళ, యువజన, వాసవి సేవాదళ్, విద్యార్థి విభాగాలకు చెందిన కార్యవర్గాలు ప్రమాణస్వీకారం చేసాయి. అర్బన్ ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికైన ముక్కాల ద్వారకానాథ్ రూ॥40లక్షల విలువచేసే స్థలాన్ని ఆర్యవైశ్య భవన నిర్మాణానికి వితరణ చేయడం పట్ల రోశయ్య అతనిని అభినందించారు. భవన శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. భవన నిర్మాణానికి తులసి చంద్రశేఖర్ లక్షరూపాయలు, మునగా నాగేశ్వరరావు సోదరులు లక్షరూపాయలు అందించారు.



రోశయ్యను సత్కరిస్తున్న ఆర్యవైశ్య ప్రముఖులు

కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ళకూరి శ్రీరామ నాగేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు ఇమ్మడిశెట్టి కోటేశ్వరరావు, వాసవీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, రాష్ట్ర మహిళా విభాగం మాజీ ప్రధాన కార్యదర్శి నల్లిమల్లి సామ్రాజ్య లక్ష్మి, అర్బన్ ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు కోట గురుబ్రహ్మం, కార్యదర్శి తులసి చంద్రశేఖర్ రూరల్ ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు కొల్లా నాగరాజు, చీతిరాల పద్మావతి, కల్యాణకృష్ణ, ఈశ్వర మురళీకృష్ణ, బయ్యాప్రసాద్, సాయిసువర్ణ, మునగా వెంకటేశ్వర్లు, మంచికంటి శ్రీనివాసులు, అర్బన్ ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి సరాబు సుబ్రహ్మణ్యం, కోశాధికారి పబ్బిశెట్టి శ్రీనివాసులు మొదలగువారు పాల్గొన్నారు.

# శ్రీసిటీలో సూపర్ ప్రగతి

పరిశ్రమలశాఖ కార్యదర్శి ప్రదీప్‌చంద్ర



రాష్ట్రంలో నెలకొన్న విద్యుత్ సరఫరా సమస్యను త్వరలో అధిగమించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు పరిశ్రమలు, వాణిజ్యశాఖ కార్యదర్శి కె.ప్రదీప్‌చంద్ర తెలిపారు. బుధవారం నెల్లూరు జిల్లా తడలోని శ్రీసిటీ సెజ్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రదీప్‌చంద్ర మాట్లాడుతూ శ్రీ సిటీ యాజమాన్యం అన్ని వసతులు కల్పిస్తున్నా మరిన్ని పరిశ్రమలు రాకపోవడానికి విద్యుత్ సమస్య ప్రధాన కారణమన్నారు. ఆరునెలల్లో ఈ సమస్య పరిష్కారమయ్యే అవకాశముందన్నారు. శ్రీ సిటీ ఎండి రవిసన్నారెడ్డి మాట్లాడుతూ తమ సెజ్‌లో టూత్‌పేస్ట్ నుంచి కార్లు వరకు అన్ని ఉత్పత్తులు జరుగుతున్నాయన్నారు. ఉద్యోగుల కొరకు ఇప్పటికే స్కూలు, హాస్టల్, హాస్పిటల్ తదితర సౌకర్యాలు కల్పించామని, త్వరలో గృహసౌకర్యం కూడా కల్పించనున్నట్లు తెలిపారు.

# అంగరంగ వైభవంగా రంగడి తిరునాళ్ళు



పవిత్ర పినాకినీనదీ తీరాన వెలసియున్న శ్రీ తల్పగిరి రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు గత నెల 22వతేదీ నుండి ఏప్రిల్ నెల 2వతేదీ వరకు అంగరంగ వైభవంగా జరిగాయి. 22వతేదీ అంకురార్పణతో ప్రారంభమైన ఉత్సవాలు 2వతేదీ తెప్పోత్సవంతో ఘనంగా ముగిసాయి. 27వతేదీన జరిగిన గరుడసేవ ఉత్సవం, 28వతేదీన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథుని కల్యాణోత్సవం 29వతేది నేత్రపర్వంగా జరిగిన రంగడి రథోత్సవం భక్తులను రంజింపజేసింది. ఏప్రిల్ 2వతేది నిర్వహించిన శ్రీస్వామి వారి తెప్పోత్సవం కనువిందుగా సాగింది. ఈ 12రోజులు జరిగిన బ్రహ్మోత్సవాల్లో జిల్లా నలుమూలల నుండి, ఇతర జిల్లాల నుండి వేలాది మంది భక్తులు పాల్గొని విశేషపూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటుచేశారు. ఈ ఉత్సవాల్లో ప్రతిరోజు సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వహణాధికారి పాయసం నాగేశ్వరరావు పర్యవేక్షించారు.

# సంపత్‌కు ఇన్‌ఛార్జ్ కమీషనర్ బాధ్యతలు



నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమీషనర్‌గా మునిసిపల్ ఇంజనీరు టి. సంపత్‌కుమార్‌ను ఆదివారం ప్రభుత్వం నియమించింది. నగర కమీషనర్‌గా ఇప్పటి వరకు పని చేసిన టియస్ఆర్ ఆంజనేయులు ఆదివారం ఉద్యోగ విరమణ చేయడంతో ఆయన స్థానంలో సంపత్ కుమార్‌ను ఇన్‌చార్జి కమీషనర్‌గా నియమిస్తూ మునిసిపల్ పరిపాలనాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆదివారం కమీషనర్ ఆంజనేయులు నుండి పాలన బాధ్యతలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ భాగ్యలక్ష్మి అధికారులు పాల్గొన్నారు.

మా "మురళీకృష్ణ" గ్రూప్ ॐ 44వ సం॥లోనికి అడుగిడిన శుభవేళ...

ఆత్మీయులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, మా కస్టమర్ దేవుళ్ళందరికి మా శుభాభినందనలు.

మీ ఆదరాభిమానాలు పొందుతున్న మా గ్రూప్

- ★ మురళీకృష్ణ 70 వెజ్ & నాన్‌వెజ్ Multicuisine A.C.Restaurant
- ★ మురళీకృష్ణ శాకాహారభోజనము కాఫీ, టిఫిన్ & ఐస్‌క్రీమ్స్
- ★ మురళీకృష్ణ నేతి మిఠాయిలు
- ★ మురళీకృష్ణ పిక్‌నిక్ ఐస్‌క్రీమ్స్

మద్రాసు బస్టాండు దగ్గర, నెల్లూరు.

17-2-2013న మా గ్రూప్ నుండి వచ్చిన మరో "ఆణిముత్యం"


నిర్వాణ

మాగుంట లే అవుట్, నెల్లూరు

ని ఆదరించి, అభిమానిస్తున్న మా కస్టమర్ దేవుళ్ళకు ధన్యవాదాలు.

సకుటుంబ సమేతంగా విచ్చేసి మా శుచి రుచికరమైన ఐటమ్స్‌ని ఆస్వాదించండి... ఆరగించండి... ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపండి.

మీ... గ్రోసు గోపాలయ్య



ఆహారమే ఆరోగ్యము ఆరోగ్యమే ఆనందం ఆనందమే అదృష్టం

PDF Compressor Free Version




KPCT
KRISHNAPATNAM PORT
India's Largest Container Terminal on the Horizon

KRISHNAPATNAM PORT COMPANY LIMITED
India's largest port on the horizon





# KRISHNAPATNAM PORT CONTAINER TERMINAL

India's Largest Container Terminal on the Horizon

## Dedicated to the Nation

by



**Shri N Kiran Kumar Reddy Garu**
Hon'ble Chief Minister, Andhra Pradesh





Guest of Honour
**Sri Anam Ramanarayana Reddy Garu**
Hon'ble Minister for Finance
Planning and Lotteries, A.P



Special Guest
**Sri Pithani Sathyanarayana Garu**
Hon'ble Minister for Social Welfare & Incharge Minister
SPSR Nellore Dist.



Special Guest
**Sri Ganta Srinivasa Rao Garu**
Honourable Minister for Infrastructure
Investment Ports, Airports and
Natural Gas, A.P



Special Guest
**Sri Dr Chinta Mohan Garu**
Honourable M.P. Tirupati



Special Guest
**Sri Balli Durga Prasad Rao Garu**
Hon'ble M.L.A
Gudur Assembly Constituency



President of the Function
**Sri Adala Prabhakara Reddy Garu**
Hon'ble M.L.A
Sarvepalli Assembly Constituency

### Advantages KPCT

- 24x7 all weather Container Terminal with no tidal restrictions
- Current capacity of 1.2 million TEUs
- Excellent road and rail connectivity to the hinterland
- Dedicated rail connectivity for the container yard
- Strategic tie-up with MLOs, Feeders, Freight Forwarders, CHAs, LSP's, Transporters, CTOs and ICDs
- Main liners, Maersk and MSC and three feeders, BTL, Xpress feeder and Far shipping regularly call at KPCT
- KPCT's logistical advantage, faster turnaround times and competitive tariffs make the Importers and Exporters competitive in the international trade

NAVAYUGA
NAVAYUGA GROUP OF COMPANIES


Edited, Published, Printed & owned by THUNGA SIVAPRABHATH REDDY, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at Roopa Graphics, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-THUNGA SIVAPRABHATH REDDY, Executive Editor-G.SREENIVASULU REDDY.